Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్కూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను


వెంటనే కావలెను

• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 345 | హైదరాబాద్ | ఆదివారం 01 నవంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR



ప్రతిపక్షం అవరోధ పక్షం

- దేశాభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు
- రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు
- ప్రజల మధ్య విభజన తీసుకురావాలని వారి కుట్ర
- అటువంటి శక్తులకు వ్యతిరేకంగా దేశం ఐక్యంగా నిలవాలి
- 'రాష్ట్రీయ ఏక్తా దివస్'లో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు
- కీలక చర్యలు తీసుకోబోతున్నామని ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 31 (ప్రజాతీర్పు)

ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలు కేవలం విరోధ పక్షం(వ్యతిరేకించే వర్గం)గానే కాకుండా, అవరోధ పక్షం(అడ్డంకులు సృష్టించే వర్గం)గా మారాయని మండిపడ్డారు. నిరాశలో మునిగిపోయిన ప్రతిపక్షాలు దేశాభివృద్ధికి అడ్డంకిగా మారిపోయాయని ఆక్షేపించారు. రాజ్యాంగ

-2వ పేజీలో



నేడే రామ్‌లీలా
మైదాన్‌లో మహా ర్యాలీ

- పెద్ద సంఖ్యలో పాల్గొననున్న ఇండియా కూటమి నేతలు.. అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు
- 4 వేల మంది పోలీసులు, కేంద్ర బలగాల మోహరింపు
- 200కు పైగా సీసీటీవీ కెమెరాల నిఘా
- 50 వేల మందికి పైగా తరలివస్తారని అంచనా

న్యూఢిల్లీ, అక్టోబరు 31 (ప్రజాతీర్పు)

ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో ఆదివారం ఇండియా కూటమి మెగా ర్యాలీకి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలతోపాటు ఆయా పార్టీల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఓటరు జాబితాలో

-2వ పేజీలో



సన్న బియ్యం
గరిష్ఠ ధరలు ఖరారు!

- బీపీటీ, కేఎన్ఎం రూ.66..
- తెలంగాణ సోనా, ఆర్ఎన్ఆర్ రూ.74, హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రూ.79..
- ఈ రేట్లకు అమ్మకపోతే కఠిన చర్యలు

హైదరాబాద్, అక్టోబరు 31 (ప్రజాతీర్పు)

అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతతో బియ్యం ధరల్ని అడ్డగోలుగా పెంచుతున్న రైస్‌మిల్లర్లు, బియ్యం ట్రేడర్లను దారిలోకి తెచ్చేందుకు

-2వ పేజీలో

మియా'పూర్' పాలిటిక్స్!

కేసీఆర్‌పై బురదచల్లే యత్నం

- ఆయన హయాంలోనే రక్షించేందుకు బీజం
- న్యాయపరమైన చర్యలు తీసుకున్న అప్పటి సర్కార్
- చవకబారు రాజకీయాలను తిప్పికొట్టిన హరీశ్
- తీర్పు రాగానే అమ్ముకునే యత్నంలో రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ నగర శివారులోని మియాపూర్‌లోని 550 ఎకరాలకు పైగా ఉన్న భూముల వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. వేలకోట్ల విలువైన భూములను కాపాడింది మేమేనంటూ సీఎం రేవంత్‌రెడ్డి చెబుతుండగా, తమ హయాంలోనే భూములు కాపాడేందుకు బీజం వేశామని బీఆర్ఎస్ అంటోంది. వాస్తవానికి మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ వివాదంపై అక్టోబర్ 29న సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. సర్వే నంబర్లు 100, 101 పరిధిలోని 550 ఎకరాల 39 గుంటల భూమిపై తెలంగాణ ప్రభుత్వానిదే అంటూ తీర్పు ఇచ్చింది.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

తీర్పు వెలువడిన మరుసటి రోజే రాజకీయ విమర్శలు మొదలయ్యాయి. అప్పటి ప్రభుత్వం భూముల రికార్డులను తారుమారు చేసి ప్రైవేటు వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దీనికి కౌంటర్‌గా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే భూములను కాపాడేందుకు న్యాయపోరాటం జరిగిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు సష్టం చేశారు.



బీజం వేసిందే బీఆర్ఎస్సేనా..

నేడు వేల కోట్ల విలువైన మియాపూర్ భూములను అమ్ముకునేందుకు సిద్ధమైన సీఎం రేవంత్‌రెడ్డికి తెలియని విషయాన్ని బీఆర్ఎస్ గుర్తు చేస్తోంది. ఈ భూములపై బీఆర్ఎస్ హయాంలోనే న్యాయపోరాటం చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు కౌంటర్ ఇచ్చారు. మియాపూర్ భూములను కాపాడేందుకు కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ముందుగానే న్యాయపరమైన చర్యలు తీసుకుందని చెప్పారు. ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సి.ఎస్. వైద్యనాథన్‌ను 2015లోనే నియమించిందని, 2015 ఏప్రిల్ 7 నుంచి ఆయన సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వ తరఫున వాదనలు వినిపించారని వివరించారు. మియాపూర్ భూముల వివాదం 2003లో ఎస్ఎల్‌పీగా సుప్రీంకోర్టుకు చేరి, 2013లో సివిల్ అప్పీల్‌గా మారిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఈ కేసుకు సంబంధించిన పిటిషన్లు, అఫిడవిట్లు, పత్రాలు, ఆధారాలను బీఆర్ఎస్ ప్రభుత్వం సేకరించి కోర్టు ముందు ఉంచిందని పేర్కొన్నారు. 2023 జూన్ 15న సుప్రీంకోర్టు ఇచ్చిన 'ట్రినిటీ ఇన్‌ఫ్రావెంచర్స్ లిమిటెడ్ వర్సెస్ ఎం.ఎస్. మూర్తి' తీర్పును కూడా హరీశ్‌రావు ప్రస్తావించారు. ఆ తీర్పులోని 93వ పేరాలో ఉన్న కొన్ని చట్టపరమైన పదాలు, నిబంధనలను మియాపూర్ కేసులో తాజా తీర్పు ప్రస్తావించిందని చెప్పారు. ట్రినిటీ కేసు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ముగిసిందని, రెండు కేసుల్లోనూ వైద్యనాథన్ రాష్ట్రం తరఫున వాదించారని హరీశ్ రావు



వివరించారు. ఈ కోర్టు రికార్డులే బీఆర్ఎస్ ప్రభుత్వం.. ప్రభుత్వ భూములను కాపాడేందుకు చొరవ తీసుకుందని నిరూపిస్తున్నాయని హరీశ్‌రావు వాదిస్తున్నారు.

అమ్ముకునే యత్నంలో రేవంత్..

మియాపూర్ భూములు జాతీయ రహదారి 65కు సమీపంలో ఉండటంతో వాటి విలువ భారీగా ఉంది. ఈ భూముల మార్కెట్ విలువపై వేర్వేరు అంచనాలు వెలువడుతున్నాయి. కొన్ని వార్తా కథనాలు రూ.25 వేల కోట్లకుపైగా అంచనా వేయగా, మరికొన్ని రూ.50 వేల కోట్ల నుంచి రూ.55 వేల కోట్ల వరకు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సుమారు రూ.50 వేల కోట్ల విలువ ఉంటుందని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో భూములను వెంటనే స్వాధీనం చేసుకుని రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అధికారులు చర్యలు ప్రారంభించారు. అయితే, ఈ భూములను వేలం వేసి వచ్చే ఆదాయాన్ని సాగునీరు, విద్య, వైద్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. భూములను ఖాళీగా ఉంచితే మళ్లీ ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉందని, అందుకే వాటిని ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడేలా చేయాలని చెబుతున్నా.. ఈ పథకం వెనుక సీఎం రియల్ ఎస్టేట్ వ్యాపార వ్యూహం కనిపిస్తోందన్నది బీఆర్ఎస్ వాదన. ఈ క్రమంలో వేల కోట్ల విలువైన ఈ భూములను ప్రభుత్వం ఎలా వినియోగిస్తుందన్నది ఇప్పుడు కీలకంగా మారింది.



మంచిరేవులలో భూముల కుంభకోణం..
సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- ప్రభుత్వ భూములపై క్రెడిట్ చోరీకి పాల్పడుతున్న రేవంత్‌రెడ్డి
- జడ్జిమెంట్ సిరా ఆరక ముందే మియాపూర్ భూమున్ని అమ్మకానికి పెడుతున్న ప్రభుత్వం
- భారాస శాసనసభాపక్ష ఉప నేత హరీశ్‌రావు
- భారాస హయాంలో ప్రభుత్వ భూములను కాపాడడంలో భాగంగా వచ్చిన కోర్టు తీర్పు కాపీలను చూపెడుతున్న హరీశ్‌రావు

హైదరాబాద్, అక్టోబరు 31 (ప్రజాతీర్పు)

రాజధానిలోని మంచిరేవుల భూములను భారాస ప్రభుత్వం కాపాడితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.2 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని భారాస శాసనసభాపక్ష ఉప నేత హరీశ్‌రావు ఆరోపించారు. ఈ కుంభకోణంపై సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో శనివారం ఆయన పార్టీ నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "మంచిరేవుల భూములను కేసీఆర్ అమ్ముకునే ప్రయత్నం చేశారనే ఆరోపణలు సత్యదూరం. ఈ భూములపై 2010లో అనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టులో ఓడిపోయింది. ప్రైవేటు వ్యక్తులకు అనుకూలంగా తీర్పు వచ్చింది. ఆనాడు ఉద్దేశపూర్వకంగానే అడ్వకేట్ జనరల్ హాజరు కాలేదు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక.. వైద్యనాథన్‌తో పాటు సీనియర్ న్యాయవాది గిరిని నియమించి గట్టిగా వాదిస్తే 2021 డిసెంబరులో

-2వ పేజీలో

మహారాష్ట్ర అభ్యంతరాలకు
పరిష్కారం చూపాలి

- తుమ్మిడిహెట్టిపై సమీక్షలో మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, అక్టోబరు 31 (ప్రజాతీర్పు)

ప్రతిపాదిత తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై మహారాష్ట్ర వ్యక్తం చేస్తున్న ముంపు, పర్యావరణ సంబంధిత అందళనలు, అభ్యంతరాలకు పరిష్కారం చూపాలని నీటిపారుదల శాఖ ఇంజినీర్లు, అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. గత నెల 26న సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్ర సీఎంతో ఈ బ్యారేజీ నిర్మాణంపై చర్చించారు. ఆ రోజు వ్యక్తమైన అభ్యంతరాలు, ఇతర అంశాలకు పరిష్కారాలు చూపే కార్యాచరణపై మంత్రి ఉత్తమ్ హైదరాబాద్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టు సాగునీటి లక్ష్యాలకు భంగం కలగకుండా పర్యావరణ ప్రభావాన్ని తగ్గించే ఇంజినీరింగ్ మార్పులను పరిశీలించాలి. వివిధ మట్టాల వద్ద జలాశయం వల్ల

-2వ పేజీలో





ఓట్ల చోరీ దేశ ద్రోహమే

ఢిల్లీలో మల్లికార్జున ఖర్గే నివాసంలో విపక్షాల మాక్ పార్లమెంట్

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా అభిశంసన తీర్మానం

సీఈసీని తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్

దేశద్రోహం ఆరోపణల కింద కోర్టులో విచారణ జరపాలి.. రాహుల్ గాంధీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 31 (ప్రజాతీర్పు)

దేశంలో ఓట్ల చోరీకి పాల్పడిన ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై దేశద్రోహం ఆరోపణల కింద కోర్టులో విచారణ జరపాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే నివాసంలో విపక్ష కూటమి 'ఇండియా'కూటమి ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ సమావేశం నిర్వహించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా

-2వ పేజీలో

మంచిరేవులలో భూముల కుంభకోణం..

సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

(మొదటి పేజీ తరువాయి)

డివిజన్ బెంచ్‌లో ఈ కేసును గెలిచాం.దీనిపై ప్రైవేటు వ్యక్తులు సుప్రీంకోర్టుకు వెళ్తే భారాస ప్రభుత్వం అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా కేకే వేణుగోపాల్, వైద్యనాథన్, గిరిలను నియమించి సుప్రీంకోర్టులో కూడా ఉత్తర్వులను తీసుకొచ్చి నాడు 142 ఎకరాలను కాపాడింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దక్షిణం వైపు కాంపౌండ్ వాల్‌ను రాత్రికి రాత్రి పడగొట్టి 10 ఎకరాల 10 గుంటల భూమిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించింది. గ్రేహౌండ్స్‌కు సంబంధించిన ఈ కాంపౌండ్ వాల్‌ను ముట్టుకునే ధైర్యం ప్రైవేటు వ్యక్తులకు ఉంటుందా? ఈ పది ఎకరాల భూమిని డ్రీమ్ వాలీ రిసార్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ పేరు మీద మార్చగా, 300, 400 గజాల చొప్పున అమ్ముకున్నారు. ప్రభుత్వ భూములను కాపాడిన విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు. మియాపూర్ భూములపై జడ్జిమెంట్ సిరా ఆరక ముందే కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెడుతోంది. తెలంగాణ ఏర్పడక ముందు 86 సార్లు, రాష్ట్రం వచ్చిన తర్వాత 95 సార్లు ఈ భూముల విషయం సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. కాంగ్రెస్ హయాంలో కేవలం 11 సార్లు మాత్రమే వచ్చింది. భారాసకు దురుద్దేశం ఉంటే పదేళ్ల పాటు ఎందుకు పోరాటం చేస్తాం? భూపాలపల్లిలో 106 ఎకరాల అటవీ భూముల వ్యవహారాన్ని నాడు 20ఏళ్లు కాంగ్రెస్, తెదేపా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. భారాస ప్రభుత్వం సమర్థ వాదన వినిపించడంతోనే అవి అటవీ భూములని 2018లో హైకోర్టులో తీర్పు వచ్చింది” అని వివరించారు.

సీఎం కుటుంబ సభ్యుల కోసమే నార్సింగిలో రోడ్డు ఎలైన్‌మెంట్ మార్పు

నార్సింగి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యుల ప్రయోజనాల కోసమే నార్సింగిలో 100 అడుగుల రోడ్డు ఎలైన్‌మెంట్ మార్చారని హరీశ్‌రావు ఆరోపించారు. షేక్‌పేట నుంచి గండిపేట మండలం ఎంజీఐటీ కళాశాల వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్డు ఎలైన్‌మెంట్ మార్పుల వల్ల నిర్వాసితులుగా మారనున్న బాధితుల సమస్యలు తెలుసుకునేందుకు శనివారం మాజీ మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్సీ డా.దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, భారాస నేత కార్తీక్‌రెడ్డిలతో కలిసి ఆయన పాదయాత్ర చేశారు. బాధితులను కలిసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు.“కోకాపేటలో గజం రూ.2 లక్షలు పలుకుతుంటే, రూ.110 కోట్ల విలువైన భూమిని.. గజం రూ.47 వేల చొప్పున కేవలం రూ.26 కోట్లకే కట్టబెట్టారు. ఆనాడు 400 ఏళ్ల హనుమాన్ దేవాలయాన్ని కాపాడుతూ రోడ్డు వేసేందుకు కేసీఆర్.. ఒక్క ఇల్లు పోకుండా 2018లో గెజిట్ ఇస్తే నేడు రేవంత్‌రెడ్డి ఒక బిల్డర్ ధనదాహం కోసం 10 అపార్ట్‌మెంట్లు, 5 వేల మంది జీవితాలతో చెలగాటమాడుతున్నారు. నార్సింగిలో రెడ్ మార్కులు తుడిచేదాకా భారాస అండగా ఉంటుంది. ఏ ఒక్క భవనంపై చేయిపడినా ఊరుకోం. 2026 నాటి అక్రమ గెజిట్‌ను తక్షణం రద్దు చేయాల్సిందే. ముఖ్యమంత్రి సోదరుడి ఆఫీసులోనే రాధా రియల్టర్ కూర్చుంటున్నారు. అందుకే రాత్రికి రాత్రి జీవోలు, గెజిట్‌లు వస్తున్నాయి” అని హరీశ్‌రావు ఆరోపించారు.

ప్రతిపక్షం అవరోధ పక్షం

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించారు. రాజ్యాంగ సరిహద్దులను ఛిన్నాభిన్నం చేయడంలో నిమగ్నమయ్యారని విపక్ష నేతలపై నిప్పులు చెరిగారు. విపక్షాల తీరు చాలా దురదృష్టకరమని అన్నారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా శనివారం గుజరాత్ రాష్ట్రం నర్మదా జిల్లాలోని ఏక్తా నగర్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సభలో మోదీ ప్రసంగించారు. ప్రతిపక్షాలు దేశ ప్రజల మధ్య విభజన తీసుకురావాలని, యువతను రెచ్చగొట్టాలని చూస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలను పరోక్షంగా ప్రస్తావించారు. విదేశాల్లో రహస్యంగా ఎవరిని ఎవరు కలుస్తున్నారు? భారతదేశానికి వ్యతిరేక శక్తులు ఎవరికి మద్దతు ఇస్తున్నాయి? భారతదేశ శత్రువుల భాషలో ఎవరు మాట్లాడుతున్నారు? అని పేర్కొన్నారు. అటువంటి శక్తులకు వ్యతిరేకంగా దేశం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ఇంధన సంక్షోభం నేపథ్యంలో భారత వ్యతిరేక శక్తులు క్రియాశీలకంగా మారాయని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచం అత్యంత క్లిష్టమైన కాలాన్ని ఎదుర్కొంటోందని, అనేక దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్నాయని, ఆర్థిక వ్యవస్థలు ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. మన దేశం బాహ్య సవాళ్లకు పరిష్కారాలను వెతుకుతున్న తరుణంలో, దేశంలోని కొన్ని శక్తులు అబద్ధాలను, పుకార్లను వ్యాప్తి చేస్తూ అస్థిరతను సృష్టించే ప్రయత్నం చేశాయని ఆరోపించారు. కానీ, దేశ ప్రజలు మాత్రం దేశానికి అండగా నిలిచారని ప్రశంసించారు.

దిమాగీ నక్సల్స్ ముప్పు ఎక్కువగా ఉంది

సోషల్ మీడియాను ఒక ఆయుధంగా వాడుతున్నారని, అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, తద్వారా భారతదేశ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని మోదీ ధ్వజమెత్తారు. దేశాన్ని నక్సలిజం, మావోయిజం నుంచి విముక్తం చేసేవరకు విశ్రమించబోమని గత ఏడాదే చెప్పానని, ఆ మాటను నిలబెట్టుకున్నానని వెల్లడించారు. నక్సలైట్ల వ్యవస్థను అంతం చేసినప్పటికీ, మేధో నక్సలైట్ల(దిమాగీ నక్సల్స్) ముప్పు ఇంకా చాలా ఎక్కువగా ఉందని వ్యాఖ్యానించారు. మనం కీలక చర్యలు తీసుకోబోతున్నామని, దేశ సరిహద్దులను పూర్తిగా సురక్షితంగా మార్చడం, చొరబాట్లను, జనాభా మార్పులను అరికట్టడం, లౌకిక పౌర స్మృతి వైపు పయనించడం వంటివి ఇందులో ఉన్నాయని ప్రకటించారు. 'ఏక్ భారత్--శ్రేష్ఠ భారత్, వికసిత్ భారత్ అనేవి మన రెండు లక్ష్యాలని పునరుద్ఘాటించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చూపిన మార్గంలోనే దేశం ముందుకు సాగుతోందని తేల్చిచెప్పారు.

50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు

పేదరిక నిర్మూలనకు గత ప్రభుత్వాలు చేసిందేమీ లేదని ప్రధాని మోదీ తప్పుపట్టారు. పేదరికాన్ని నిర్మూలిస్తామని నినాదాలు చేసిన వారే స్వయంగా మరింత ధనవంతులుగా మారారని చెప్పారు. ప్రపంచ బ్యాంకు నివేదికను ప్రస్తావిస్తూ.. 2014 తర్వాత 50 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. గతంలో ప్రతి 100 మందిలో 27 మంది తీవ్ర పేదరికంలో ఉండేవారని, నేడు ఆ సంఖ్య క్రమంగా తగ్గి, ప్రతి 100 మందిలో ముగ్గురికంటే తక్కువకు చేరుకుందని వెల్లడించారు. పేదల సంక్షేమం, సాధికారతపై తమ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించడం వల్లే ఈ మార్పు సాధ్యమైందని తేల్చిచెప్పారు.

సర్దార్ పటేల్‌కు ఘన నివాళులు

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఏక్తానగర్‌లో ఉన్న 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' వద్ద మోదీ ఘనంగా నివాళులర్పించారు. పటేల్ విగ్రహానికి నమస్కరించారు. జాతీయ సమగ్రతకు, దేశ నిర్మాణానికి పటేల్ అందించిన కృషిని కొనియాడారు. బలమైన, సంపన్నమైన, సమర్థవంతమైన భారతదేశాన్ని నిర్మించేందుకు ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని ప్రశంసించారు.

అలరించిన 'నక్సల్ ముక్త్ భారత్'

పటేల్ జయంతి సందర్భంగా ఏక్తానగర్‌లో నిర్వహించిన ఏక్తా దివస్ పరేడ్ విశేషంగా ఆకట్టుకుంది. ఒకప్పుడు మావోయిస్టుల నీడలో ఉన్న 126 జిల్లాలకు చెందిన 2 వేల మంది కళాకారులు తమ ఆటపాటలతో అలరించారు. భయం, హింసతో నిండిన పరిస్థితుల నుంచి నక్సల్స్ రహిత భారతదేశం వైపు సాగిన తమ పరివర్తన గాథను ప్రదర్శించారు. ఆయా కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా వీక్షించారు. 'నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా' నృత్య దర్శకత్వంలో రూపొందిన 'నక్సల్ ముక్త్ భారత్' అనే నాటకం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఏక్తా దివస్ పరేడ్‌కు దేశవ్యాప్తంగా 126 జిల్లాలకు చెందిన సుమారు 5,000 మందిని ప్రత్యేకంగా ఆహ్వా?వనించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, సైనిక బలగాలు కవాతు నిర్వహించాయి.

ఓట్ల చోరీ దేశ ద్రోహమే

(మొదటి పేజీ తరువాయి)



బహిరంగంగా అభిశంసన తీర్మానాన్ని మల్లికార్జున ఖర్గే ప్రవేశపెట్టగా, సభ్యులంతా చేతులెత్తి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆయనను తక్షణమే పదవి నుంచి తొలగించాలని తేల్చిచెప్పారు. “ఓటర్ల జాబితాల్లో అక్రమాలకు పాల్పడడానికి, ఓటర్లను తొలగించడానికి, చేర్చడానికి, ఎన్నికల ఫలితాలను తారుమారు చేయడానికి అనుమతి ఇవ్వడం ద్వారా జ్ఞానేశ్ కుమార్ ఉద్దేశపూర్వకంగా చట్టాన్ని ఉల్లంఘించారు. భారత ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన్న ఎన్నికల ప్రక్రియపై ముందుగానే పథకం వేసి, దాడిని అమలు చేసినందుకు ఆయన దోషి. ఇది ఒక నేరపూరిత చర్య, అంతేకాకుండా దేశానికి, రాజ్యాంగానికి చేసిన ద్రోహం”అని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ సభాపతిగా వ్యవహరించారు. మాక్ పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ అభిశంసనను ప్రజల ఓట్లను చోరీ చేయడానికి కుట్ర పన్నిన వారిపై ప్రయోగించిన 'రాజకీయ ఆయుధం'గా అభివరి?ణంచారు. విపక్ష ఎంపీలు, నాయకులు రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుని నివాసంలో సమావేశం కావాల్సిన పరిస్థితి రావడం చాలా విచిత్రమని, చరిత్రలో ఇలా ఎప్పుడూ జరిగి ఉండకపోవచ్చని అన్నారు. ఇతర సంస్థలను మూసివేయడం వల్ల వేరే మార్గం లేక తాము ఇక్కడ భేటీ కావాల్సి వచ్చిందన్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించే తీర్మానానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. సీఈసీపై విచారణ జరగాలని, బాధితులకు న్యాయం అందాలని తేల్చిచెప్పారు.

2024 లోక్‌సభ ఎన్నికలు 'చట్టవిరుద్ధం'

ఏ వ్యవస్థను కాపాడతానని ప్రమాణం చేశారో, అదే వ్యవస్థ వెనుక సీఈసీ దాక్కుంటున్నారని రాహుల్ విమర్శించారు. వారు ఎప్పటికీ ఇలా దాక్కోలేరని చెప్పారు. ఏదో ఒక రోజు ఈ దేశ ప్రజల ప్రతినిధులకు సమాధానం చెప్పాల్సిందేనని అన్నారు. జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా ఇక పదవిలో కొనసాగలేరని పేర్కొన్నారు. ఆయన పదవిలో కొనసాగకుండా చేసేందుకు మా దగ్గర తగినన్ని ఆధారాలు ఉన్నాయని ఉద్ఘాటించారు. తాము ఈ విషయాలన్నీ బయటపెట్టిన తర్వాత కూడా ఆయనను అలాగే పదవిలో కొనసాగించాలని బీజేపీ పట్టుబడితే.. వారి అసలు ఉద్దేశం అందరికీ స్పష్టంగా తెలిసిపోతుందని అన్నారు.

ఓటర్ల జాబితాల నుంచి 13.3 కోట్ల ఓట్లు తొలగించారని రాహుల్ ధ్వజమెత్తారు. ఇది దేశంలోని మొత్తం ఓటర్లలో 15 శాతానికి సమానమని తెలిపారు. 2024 ఎన్నికల్లో విజేతలకు, ప్రతిపక్షాలకు మధ్య ఉన్న ఓట్ల తేడా కేవలం 3 శాతం మాత్రమేనని గుర్తుచేశారు. అంటే 2024 లోక్‌సభ ఎన్నికలు 'చట్టవిరుద్ధం'అని స్వయంగా ఎన్నికల సంఘమే చెబుతోందని వెల్లడించారు. ప్రజల ఓట్లను తొలగించి, నిర్వహించిన ఎన్నికలు చట్టబద్ధం ఎలా అవుతాయని ప్రశ్నించారు. మాక్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, జైరామ్ రమేశ్, కేసీ వేణుగోపాల్‌తోపాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కూటమి పక్షాల ఎంపీలు, నేతలు పాల్గొన్నారు.

నిజమైన ఓటర్లకు రక్షణ కల్పించాలి

2014 నుంచి రాజకీయ అధికారాన్ని దక్కించుకోవడానికి, నిలుపుకోవడానికి అధికార పార్టీ అనేక తప్పుడు మార్గాలను అవలంబించిందని ఖర్గే విమర్శించారు. ఎంపీలను దొంగిలించారని, రాజకీయ పార్టీలను విచ్ఛిన్నం చేశారని, ప్రభుత్వాలను కూలదోశారని, ఎలక్టోరల్ బాండ్లు, ఈడీ, సీబీఐలను ప్రయోగించారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఓట్లను దొంగిలిస్తున్నారని ఆక్షేపించారు. ఓట్ల దొంగతనానికి తమ వద్ద వందలాది ఉదాహరణలు ఉన్నాయని తేల్చిచెప్పారు. 2023 నాటి చట్టం కారణంగానే జ్ఞానేశ్ కుమార్ ఓట్ల దొంగతనానికి పాల్పడగలుగుతున్నారని వెల్లడించారు. 2023 డిసెంబర్‌లో 145 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేసి, ఈ బిల్లును ఆమోదించడం సిగ్గుచేటు, అవమానకరం అని దుయ్యబట్టారు. ఈ చట్టం కింద ఎన్నికల కమిషనర్లకు లభించే చట్టపరమైన రక్షణపై కూడా ఖర్గే ప్రశ్నలు లేవనెత్తారు. 2023 నాటి చట్టం ఎన్నికల కమిషనర్లకు జీవితకాల రక్షణ కవచాన్ని కల్పిస్తోందని గుర్తుచేశారు. ఇంతటి రక్షణ కనీసం భారత రాష్ట్రపతికి లేదా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కూడా లేదని అన్నారు. బీజేపీని వ్యతిరేకించే ఓటర్ల పేర్లను తొలగించడానికే ఎన్నికల సంఘం 'ఎస్ఐఆర్'ను చేపట్టిందని ఆరోపించారు. నిజమైన ఓటర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి చొరబాటుదారుల అంశాన్ని వాడుకుంటోందని చెప్పా రు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు సార్వత్రిక వయోజన ఓటుహక్కు కల్పించిన అంశాన్ని ఖర్గే ప్రస్తావించారు. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలు ఏర్పడినప్పుడు మహిళలకు వెంటనే ఓటుహక్కు లభించలేదని గుర్తుచేశారు. ఆయా దే శాలతో పోలిస్తే భారతదేశం అనుసరించిన విధానం చాలా విశిష్టమైనదని తెలియజేశారు. అప్పట్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) సార్వత్రిక ఓటు హక్కును వ్యతిరేకించిందని మండిపడ్డారు.

జ్ఞానేశ్ కుమార్‌పై ప్రతిపక్ష 'ఇండియా'కూటమి చేస్తున్న ఆరు ప్రధాన ఆరోపణలను మల్లికార్జున ఖర్గే చదివి వినిపించారు. అవి ఏమిటంటే..

1. ఎన్నికలను చోరీ చేయడానికి పెద్ద కుట్ర జరిగింది. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలకు జ్ఞానేశ్ కుమార్ సహకరించారు.
2. ఓటర్ల జాబితాల నుంచి 13.2 కోట్ల మంది ఓటర్ల పేర్లను అన్యాయంగా తొలగించారు.
3. పార్లమెంట్ ఆమోదం లేకుండానే ఫారం--6లో ఇష్టారాజ్యంగా మార్పులు చేర్పులు చేశారు.
4. కేంద్రం ఎన్నికల సంఘం ఈసీఐనెట్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఓటర్ల జాబితాలను తమ ఆధీనంలోకి తీసుకుంది.
5. ఎన్నికల సంఘం నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లను ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దూరంగా ఉంచారు. వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదు.
6. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రధానమంత్రి, హోంమంత్రి ఆదేశాల ప్రకారమే పని చేస్తున్నారు. వారు చెప్పినట్టల్లా నడుచుకుంటున్నారు.

ఎన్నికల సంఘం గౌరవాన్ని కాపాడేందుకే తీర్మానం

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ముమ్మాటికీ ఓట్ల దొంగతనానికి పాల్పడ్డారని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ఆదేశాల మేరకు వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. జ్ఞానేశ్ కుమార్‌పై కచ్చితంగా దేశద్రోహం కేసు పెట్టాలని అన్నారు. మాక్ పార్లమెంట్‌లో ఖర్గే మాట్లాడారు. మోదీ, అమిత్ షాల ప్రత్యక్ష ఆదేశాల మేరకే ఎన్నికల సంఘాన్ని నడుపుతున్నారని సీఈసీపై నిప్పులు చెరిగారు. ఏడు నెలల క్రితం 193 మంది ప్రతిపక్ష ఎంపీలు సీఈసీని తొలగించాలని కోరుతూ పార్లమెంట్ ఉభయ సభల్లో తీర్మానాన్ని ప్రవేశపెట్టినట్లు గుర్తుచేశారు. అయితే, తమ నోటీసులను తిరస్కరించారని తప్పుపట్టారు. అందువల్ల ఈరోజు ఇక్కడ మాక్ పార్లమెంట్ నిర్వహిస్తున్నామని, ఎన్నికల సంఘం గౌరవాన్ని కాపాడేందుకు సీఈసీపై అభిశంసన తీర్మానం ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. సీఈసీ పట్ల ప్రతిపక్షాలకు ఎలాంటి వ్యక్తిగత కక్ష లేదని, రాజ్యాంగానికి అనుగుణంగా ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా పనిచేయాలని కోరుకుంటున్నామని ఖర్గే స్పష్టంచేశారు. ఎన్నికల సంఘం పట్ల సామాన్య ప్రజలకు ఉన్న నమ్మకం చెక్కుచెదరకుండా ఉండాలని చెప్పారు. బలహీన వర్గాలు, మహిళలు, యువతకు ఉన్న ఓటు హక్కును ఢిల్లీలో కూర్చున్న ఎవరో కంప్యూటర్ ద్వారా రహస్యంగా తొలగించకుండా జాగ్రత్తపడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఉద్ఘాటించారు.



పీఆర్జీటీపీఏ సిరిసిల్ల సంఘాన్ని

అభినంధించిన జిల్లా విద్యాధికారి

సిరిసిల్ల అక్టోబర్ 31 ప్రజాతీర్పు ప్రతినిధి

నూతనంగా ఏర్పడిన పీఆర్జీటీపీఏ రాజన్న సిరిసిల్ల జిల్లా సంఘం నాయకులు జిల్లా విద్యాధికారి ని మర్యాద పూర్యకం గా కలిసారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో పీఆర్జీటీపీఏ స్టేట్ ప్రెసిడెంట్ వేమిరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా బాడీ ఎలక్షన్స్ లో రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ బాడీ ప్రెసిడెంట్ గా శంకర్ బాబు, జనరల్ సెక్రటరీ మనోహర్, వైస్ ప్రెసిడెంట్ కవిత, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ లు తిరుమల, రమేష్, సెక్రటరీ గా ఎల్లేష్ గౌడ్ లు ఏకగ్రీవం గా ఎన్నిక అయ్యారు, వీరికి జిల్లా విద్యాధికారి అభినందనలు తెలుపుతు, ఏసీ, ఏటీ, బీసీ మైనారిటీ, జనరల్ గురుకుల లోని ఉద్యోగుల సమస్యల ని ప్రభుత్వనికి పంపిస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా పీఆర్జీటీపీఏ జిల్లా కమిటీని అభినందించారు.

ఐడీబీఐ ప్రైవేటీకరణకు

ఇంత తొందరెందుకు?

'ఎక్స్'లో కేంద్రాన్ని ప్రశ్నించిన కేటీఆర్



హైదరాబాద్: ఐడీబీఐ బ్యాంకు ఉద్యోగులు లేవనెత్తుతున్న అభ్యంతరాలు, చేస్తున్న ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. బ్యాంకు ప్రైవేటీకరణపై ఆయన శనివారం 'ఎక్స్'లో స్పందించారు. 'ఐడీబీఐ విలువను తక్కువగా అంచనా వేస్తున్నారనే వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. బిడ్ల రిజర్వ్ ధర కంటే తక్కువగా వచ్చినప్పుడు నిబంధనలు, వాల్యుయేషన్ విధానాలను ఎందుకు మార్చారు? హైదరాబాద్‌లో ఆ బ్యాంకుకు విలువైన భూములతో పాటు దానికి ఉన్న కీలక రియల్ ఎస్టేట్ ఆస్తుల విలువను పూర్తిస్థాయిలో లెక్కలోకి తీసుకున్నారా? దేశానికి పేరున్న ప్రభుత్వ రంగ బ్యాంకును ప్రైవేట్ సంస్థకు అప్పగించే ముందు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలి. బ్యాంకు ప్రైవేటీకరణలో ఇంత తొందర ఎందుకు? దేశ ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగ సంస్థల విలువ, భవిష్యత్ విషయంలో పారదర్శకత ఎందుకు పాటించడం లేదు' అని కేటీఆర్ కేంద్రాన్ని ప్రశ్నించారు.

మహారాష్ట్ర అభ్యంతరాలకు పరిష్కారం చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభావితమయ్యే భూముల విస్తీర్ణాన్ని సమగ్రంగా అంచనా వేయాలి. వాస్తవ ముంపునకు సంబంధించిన మ్యాప్‌లను రూపొందించాలి. అటవీ, పర్యావరణ ప్రభావిత మండలాలు, సంరక్షిత కోర్ ప్రాంతాలు, రెవెన్యూ భూములు, జనావాసాలను పటాల్లో స్పష్టంగా గుర్తించాలి. వీటితో ఆ రాష్ట్ర ఆందోళనను నివృత్తి చేసే మార్గాలను అన్వేషించాలి.సుందిళ్ల, ఎల్లంపల్లి జలాశయాలతో కూడిన సమగ్ర వ్యవస్థతో 77 టీఎంసీలను తరలించి, 7 జిల్లాల పరిధిలో 5.85 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తే నిల్వ సామర్థ్యం 2.18 టీఎంసీలు, 152 మీటర్లకు పెంచితే 5.69 టీఎంసీలకు చేరుతుంది. 152 మీటర్ల వద్ద ముంపు కూడా పరిమితంగానే ఉంటుందని అంచనాలు సూచిస్తున్నాయి' అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో శాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్, ఈఎన్సీ రమేశ్‌బాబు పాల్గొన్నారు.

సన్న బియ్యం గరిష్ఠ ధరలు ఖరారు!

(మొదటి పేజీ తరువాయి)

పౌరసరఫరాలశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. కొద్దిరోజులుగా అధికారులు తనిఖీలు చేస్తుండగా.. శనివారం నాడు రైస్‌మిల్లర్లు, ట్రేడర్లతో సమావేశమై వినియోగదారులకు అమ్మాల్సిన ధరల్ని ఖరారు చేసింది. అంతకు మించి ఎక్కువ రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ప్రస్తుతం మేలు రకం సన్నాల్ని రూ.75-80 నుంచి రూ.95 వరకు విక్రయిస్తున్నారు. ఈ వ్యవహారంపై పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం నిర్వహించిన సమావేశంలో బియ్యం ధరల్ని నియంత్రించేలా తనిఖీల్ని ముమ్మరం చేయాలన్నారు.బీపీటీ బియ్యం ధరను కిలోకు రూ.66 మించకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ నేపథ్యంలో కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సూచనల మేరకు పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ మిల్లర్లు, ట్రేడర్లతో సమావేశమయ్యారు.“దేశంలో వరిసాగు, దిగుబడి, సేకరణలో ముందున్న తెలంగాణలో బియ్యం ధరలు తక్కువగా ఉండాలి కానీ..భారీగా పెరగడం ఏమిటి? మిల్లర్లు, హోల్‌సేల్, రిటైల్‌ట్రేడర్లు ఎవరికెంత మార్జిన్లు ఉండాలో చూసుకోండి..వినియోగదారులకు మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మాలి.అంతకుమించి వసూలు చేస్తే చర్యలు చాలా కఠినంగా ఉంటాయి” అని డైరెక్టర్ తేల్చిచెప్పారు.

నేడే రామ్‌లీలా మైదాన్‌లో మహా ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

అవకతవకలకు నిరసనగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో చేపట్టే ఈ ర్యాలీతో తమ సత్తా చాటేందుకు విపక్షాలు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకున్నాయి. రామ్ లీలా మైదాన్ ప్రధాన ద్వారంపైన త్రివర్ణాలతో కూడిన టెంట్‌ను ఏర్పాటు చేశారు. ర్యాలీలో పాలుపంచుకునే ఇండియా కూటమి పార్టీలు వేటికవే ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసుకున్నాయి. యువత, విద్యార్థులు, మహిళలు, కారి?మకులు, పౌర సమాజాల సభ్యులు కూడా ఈ ర్యాలీలో పాల్గొననున్నారు. కాక్రోచ్ జనతా పార్టీ, ఇతర విద్యార్థి సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఆదివారం ఉదయం మింటోరోడ్-- కన్నాట్‌ప్లేస్ జంక్షన్ నుంచి చలో ఢిల్లీ పేరుతో మొదలయ్యే ర్యాలీ మధ్యాహ్నం 12 గంటలకు రామ్‌లీలా మైదాన్‌లో ముగుస్తుంది. అక్కడ సభ నిర్వహిస్తారు. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే నివాసం నుంచి మార్చ్ ప్రారంభ స్థానం వరకు ఇండియా కూటమి నేతలు బస్సుల్లో ప్రయాణించనున్నారు. మైదానంలోకి చేరుకున్నాక ప్రతిపక్షాల సీనియర్ నేతలకు ప్రధాన వేదిక, ఇండియా కూటమి పార్టీల రాష్ట్రాల ప్రతినిధులకు మరో వేదికను సిద్ధం చేశారు. అనేక వరుసల్లో తెల్లటి టెంట్లు, మెటల్ బారికేడ్లు, కూర్చునేందుకు కుర్చీలను ఏర్పాటు చేశారు. మైదాన్‌లో రాత్రి బసకు అధికారులు అనుమతివ్వలేదు. నిర్వాహకులు పది లక్షల మంది రావచ్చని చెబుతుండగా, పోలీసులు మాత్రం 50 వేల మంది వరకు రావచ్చని అంచనా వేస్తున్నారు.

ప్రత్యేక ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు

మహా ర్యాలీ నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. 4 వేల మందికి పైగా పోలీసు సిబ్బందితోపాటు కేంద్ర సాయుధ పోలీ సు బలగాలను మోహరించారు. రామ్‌లీలా మైదాన్ ప్రాంతాన్ని 14 జోన్లుగా విభజించారు. నిఘా కోసం 200కు పైగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మింటో బ్రిడ్జ్ నుంచి కార్యక్రమ వేదిక వర కు ర్యాలీ సాగే మార్గంలోనూ, రామ్‌లీలా మైదాన్ వద్ద కూడా భారీ పోలీసులను బందోబస్తులో ఉంచారు. విపక్షాల ఆందోళన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ఈ నెలారంభంలో పిలిపించిన 270 కంపెనీల సీఏపీఎఫ్ జవాన్ల మోహరింపును నవంబర్ 16 వరకు మూడోసారి పొడిగించారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను పర్యవేక్షించడంతోపాటు అసాంఘిక శక్తులను గుర్తించడానికి తనిఖీలను ముమ్మరం చేసినట్లు ఒక సీనియర్ అధికారి తెలిపారు. డ్రోన్లతోనూ నిఘా పెట్టినట్లు చెప్పారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి అల్లర్ల నిరోధక వాహనాలు, ఇతర నిఘా పరికరాలను సిద్ధం చేశారు. రామ్‌లీలా మైదాన్ ప్రాంగణంలోని మొత్తం 14 జోన్లలో జోన్‌కు ఒక ఏసీపీ స్థాయి అధికారి పర్యవేక్షకులుగా ఉంటారు.

కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని రాజన్నకు మొక్కులు

- కంచర్ల రవిగౌడ్ సంకల్ప పాదయాత్రకు వేములవాడ బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం

(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) అక్టోబర్ -31



తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లి ముఖ్యమంత్రి ఆయితేనే రాష్ట్రం బాగుపడుతుందని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉంటారని, నాడు రాష్ట్ర సిద్దించకముందు కరువుతో ఆల్లాడిందో మళ్లి ఆదే పరిస్థితి దాపురించిందని విమర్శించారు వేములవాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ ఆలయం వద్దకు చేరుకుని సంఘీభావం తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు కంచర్ల రవిగౌడ్ చేపట్టిన పాదయాత్రకు మద్దతుగా నిలిచి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ సిరిసిల్ల నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం వరకు సంకల్ప పాదయాత్ర చేపట్టిన సిరిసిల్ల బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ మరియు విద్యార్థి నాయకులకు మద్దతుగా వేములవాడ పట్టణ బీఆర్ఎస్ సినియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్,మారం కుమార్ తో పాటు యువజన నాయకులు మంత సందిప్, బోల్లం దేవరాజు, మామిండ్ల కనకయ్య, నిమ్మశెట్టి రాజు, మిర్యాల సంతోష్, ఆంజత్ పాష,నరాల దేవేందర్, రావికంటి సాయి, గోపు మధు, ఆసద్, చిట్యాల విజయ్, పర్వేజ్, సంఘీభావం తెలపి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



వల్లభాయ్ పటేల్ గారి స్ఫూర్తిని స్మరించుకుందాం:

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 31.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహణ స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, భారతరత్న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రీయ ఏక్తా దివస్ ని పురస్కరించుకుని ఎస్పీ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ ప్రతిజ్ఞాలో భాగంగా మన దేశం యొక్క ఐక్యతను, సమగ్రతను మరియు భద్రత ను కాపాడటానికి నన్ను నేను అంకితం చేస్తున్నానని మరియు నా తోటి ప్రజల్లోకి ఈ సందేశాన్ని పంపియటానికి నా వంతు కృషి చేస్తున్నానని ప్రమాణం చేయటం జరిగింది. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఆయన దూరదృష్టి, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సర్దార్ పటేల్ గారి సేవలను స్మరిస్తూ వారి జయంతిని పురస్కరించుకుని నిర్వహించే 'జాతీయ ఐక్యతా దినోత్సవం' సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు వేణు, సైదులు, శ్రీధర్, ఆర్ ఎస్ ఐ లు,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



భారత పార్లమెంట్‌లో ప్రసంగించిన ఎస్ ఆర్ఆర్ కళాశాల విద్యార్థిని

(జక్కుల శ్రీకాంత్ ప్రజా తీర్పు ప్రతినిధి) అక్టోబర్ 31

కరీంనగర్.భారతదేశ ఉక్కుమనిషి, జాతీయ సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా భారత పార్లమెంట్‌లో నిర్వహించిన ప్రత్యేక వికసిత్ భారత్ కార్యక్రమంలో ూ== ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ూ), కరీంనగర్ విద్యార్థిని ఎం. శ్రీనిత్య ప్రసంగించే అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించే అవకాశం పొందిన ఏకైక వ్యక్తిగా శ్రీనిత్య నిలవడం విశేషం. భారత పార్లమెంట్ వంటి అత్యున్నత ప్రజాస్వామ్య వేదికపై తెలంగాణ రాష్ట్రానికి, తన విద్యాసంస్థకు ప్రాతినిధ్యం వహించడం కళాశాలకు ఎంతో గర్వకారణం.ఈ అరుదైన విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాళ్లు శ్రీ పి. నితిన్, శ్రీ టి. రాజయ్య, ు+జ+ూూ రాష్ట్ర అధ్యక్షులు మరియు చీూ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ డా. కె. సురేందర్ రెడ్డి, చీూ ప్రోగ్రామ్ ఆఫీసర్లు బి. ఎలిజబెత్ రాణి, డా. కె. అర్జున్,డా.పి.తిరుపతి,ఎం.వెంకటేశ్వర్లు, జి.రాజేందర్,అధ్యాపకులు ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి , వీ.సత్య ప్రకాష తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శ్రీనిత్యను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు కేవలం విద్యా రంగంలోనే కాకుండా జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకోవడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తగూడెం టౌన్ సీఐ జితేందర్‌కు మర్యాదపూర్వక భేటీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 31 ప్రజా తీర్పు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ జితేందర్‌ను శనివారం ఉదయం ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ జితేందర్‌కు పుష్పగుచ్ఛం అందించి పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దాసరి సారథి మాదిగ, స్టూడెంట్ రేషన్ జిల్లా ఇన్‌చార్జి, తొత్తర మోడీ ఈశ్వర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు, నాగ వెంకట దుర్గ వరప్రసాద్, ఎంఎస్‌పీ టౌన్ అధ్యక్షుడు, బోయల వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా సీనియర్ నాయకుడు, నాగరాజు మాదిగ, ముసుకుడి మోసే, ఎంఎస్ఎఫ్ టౌన్ అధ్యక్షుడు, భూక్య సుశీల లంబాడి, తురుము సాయి తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్స్ నిఘా.. 75 మందికి కౌన్సెలింగ్

మెదక్, అక్టోబర్ 31, (ప్రజా తీర్పు ప్రతినిధి):



మహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు. మెదక్, తూప్రాన్ పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో సంబంధిత డీఎస్పీల పర్యవేక్షణలో షీ టీమ్స్ పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అక్టోబర్ నెలలో జిల్లావ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో మహిళలు, బాలికల భద్రత, వేధింపుల నివారణ, సైబర్ నేరాలపై 54 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. మహిళలను వేధిస్తున్న 75 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు, 2 ఈ-పెట్టి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మహిళలను వేధించడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, సోషల్ మీడియా ద్వారా ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయం లేకుండా తమకు ఎదురయ్యే వేధింపులపై షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

సిద్ధార్థ ప్లే స్కూల్‌లో ఘనంగా 'చిన్నారి చెఫ్' పోటీ

పోటీలో గ్రేడ్-1 విద్యార్థిని షేజా జోహ్రికి 'లిటిల్ చెఫ్' గుర్తింపు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 31



కరీంనగర్‌లోని సిద్ధార్థ ప్లే స్కూల్‌లో చిన్నారుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నిత్యజీవిత నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో శనివారం 'ఎ లిటిల్ చెఫ్' పోటీని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రంగురంగుల ఏప్రాన్లు, చెఫ్ టోపీలు ధరించి చిన్నారి వంటవారిలా సందడి చేశారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో మంటను ఉపయోగించకుండా పండ్ల సలాడ్, కూరగాయల సలాడ్ వంటి ఆరోగ్యకరమైన వంటకాలను తయారుచేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలో గ్రేడ్-1 విద్యార్థిని షేజా జోహ్రి 'లిటిల్ చెఫ్'గా ఎంపిక కావడం పాఠశాలకు ప్రత్యేక ఆనందాన్ని, గర్వాన్ని తీసుకొచ్చింది. ఆమె సాధించిన గుర్తింపు ఇతర విద్యార్థుల్లోనూ ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో సృజనాత్మకత, బృంద స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన పెరుగుతాయని తెలిపింది. పోటీలో పాల్గొన్న విద్యార్థులందరినీ అభినందించడంతో పాటు, షేజా జోహ్రికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆటలు, ఆచరణాత్మక కార్యక్రమాల ద్వారా విద్యను మరింత ఆసక్తికరంగా మార్చుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధికి సిద్ధార్థ ప్లే స్కూల్ కృషి చేస్తోందని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది.

మంథనిలో అధిక ధరల దందా.. కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త

మంథని, అక్టోబర్ 31 (ప్రజాతీర్పు)



మంథని పట్టణంలో కిరాణా దుకాణాలు, హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో ఇష్టారాజ్యంగా అధిక ధరలు వసూలు చేస్తున్నారని, అధికారులు తక్షణమే తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త నాయిని సంతోష్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. శనివారం ఆయన కలెక్టరేట్ లో వినతిపత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ.. మంథని పట్టణంలో నిత్యావసర సరుకుల ధరలు సామాన్యుడికి భారంగా మారాయన్నారు. గ్యాస్ ధరలు పెరిగాయనే సాకుతో గత ఏడాది పెంచిన టిఫిన్, భోజనం ధరలు గ్యాస్ ధరలు తగ్గినా ఇప్పటివరకు తగ్గించలేదన్నారు. హోటళ్లలో ఒక ప్లేట్ ఇడ్లీ, దోశ ధరలు అమాంతం పెంచేశారని, క్వాలిటీ మాత్రం దిగజారిందని ఆరోపించారు. అలాగే కిరాణా దుకాణాల్లో బియ్యం, నూనె, పప్పులు తదితర నిత్యావసర సరుకులను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారని, బిల్లులు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఆహార, పౌర సరఫరాల శాఖ, తూనికలు, కొలతల శాఖ అధికారులు మంథని పట్టణంలోని అన్ని వ్యాపార సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మేవారిపై, రేటు లిస్టు ప్రదర్శించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు నాయిని సంతోష్ తెలిపారు. సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో నిత్యావసరాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.



ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 31

దేశంలోని ప్రజలందరి ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యత దినోత్సవం అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో హాజరై వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తూ దేశ సమగ్రతను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

- ఎండపల్లి మండల వ్యవసాయాధికారి కమల్ల మహేష్
- పడకల్ లో "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమం

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) అక్టోబర్ 31:

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పడకల్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం"ఖేత్ బచావో అభియాన్" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహేష్ మాట్లాడుతూ భూసార పరిరక్షణకు సేంద్రీయ వ్యవసాయం, మట్టి పరీక్షలు అత్యవసరమని, అలాగే రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ఎల్ ని నో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులంతా ఆరుతడి పంటలకే ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిణి కళ్యాడపు మౌనిక, మండల గిర్దావర్ తోడేటి అన్వేష్, సర్పంచ్ బెడ్డల ప్రవీణ్, ఉప సర్పంచ్ గాదె విజయ, వార్డు సభ్యులు, గ్రామ రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిసందర్భంగా నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు కోరంసురేందర్

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు)

అక్టోబర్ 31



భారతదేశ మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరం సురేందర్ హాజరయ్యారు. టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కినేని శ్యామ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కోరం సురేందర్ మాట్లాడుతూ, ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తు చేశారు. బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం, పేదల సంక్షేమం కోసం ఆమె తీసుకొచ్చిన పథకాలు నేటికీ ఆదర్శమని అన్నారు. ఇందిరాగాంధీని ఉక్కు మహిళగా దేశ ప్రజలు గుర్తు పెట్టుకున్నారని, ఆమె ధైర్యసాహసాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆమె ఆశయాలను కొనసాగించడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్ మాట్లాడుతూ, ఇందిరాగాంధీ పేదల పక్షపాతి అని, ఆమె హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆమె బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, భద్రు, రెడ్యానాయక్, కాలే ప్రసాద్, పోశాలు, దేవా నాయక్, రవి, సర్దార్, చందర్ సింగ్, సుభాష్ చంద్ర బోస్, కోరం హనుమంతు, సంజయ్, లక్ష్మయ్య, బొడ్డు అశోక్, నాగేశ్వరావు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తునహాజరైనివాళులర్పించారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఇందిరాగాంధీ చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.చివరగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

ఆపరేషన్ పోలోతో నిజాం పాలన నుంచి విముక్తి

మేయర్ కొలగాని శ్రీనివాస్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 30)



భారతరత్న, స్వతంత్ర భారత తొలి హోంశాఖ మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలు కరీంనగర్ లో ఘనంగా నిర్వహించారు. శనివారం చైతన్యపురిలోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, తెలంగాణ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం అనంతరం 560కి పైగా స్వదేశీ సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి అఖండ భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహోన్నత నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసేందుకు ఆయన చేపట్టిన 'ఆపరేషన్ పోలో' ద్వారా తెలంగాణ ప్రాంతానికి నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిందని పేర్కొన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన కృషి, ధైర్యసాహసాలు, దూరదృష్టి భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గుజరాత్‌లోని నర్మదా నది తీరాన 182 మీటర్ల ఎత్తుతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహమైన 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ'ని నిర్మించడం ఆయనకు దేశం అందించిన ఘనమైన నివాళి అని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా ఆయన పేరుతో విద్యాసంస్థలు, వైద్య సంస్థలు, సేవా సంస్థలు ఏర్పాటు కావడం ఆయన ఆశయాలకు, దేశానికి చేసిన సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన రంప తేజవతికి ఘన సన్మానం

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) అక్టోబర్ 31

ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూఉద్యోగ విరమణ పొందిన రంప తేజవతిని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య మాట్లాడుతూ, శ్రీమతి రంప తేజవతి సింగరేణి సంస్థలో 30 సంవత్సరాల పాటు అంకితభావంతో, అకుంఠిత దీక్షతో విధులు నిర్వహించి సంస్థ అభివృద్ధికి తన వంతు సేవలందించారని కొనియాడారు. వృత్తినే దైవంగా భావిస్తూ, నీతి నిజాయితీలకు ప్రాధాన్యతనిస్తూ వివిధ గనులు, విభాగాల్లో పనిచేసి అధికారులు, సహోద్యోగుల మన్ననలు పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. విధినిర్వహణలోబాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, తనకు అప్పగించిన పనులను నిబద్ధతతో పూర్తి చేయడం ద్వారా ఉద్యోగ జీవితంలో మంచి గుర్తింపు సంపాదించుకున్నారని తెలిపారు.మూడు దశాబ్దాల పాటు సింగరేణి సంస్థలో సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఈ శుభ సందర్భంలో ఆమె సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో శేష జీవితంసుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఆమెకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని, కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన, ఆనందకరమైన జీవితాన్ని గడపాలనిమనస్ఫూర్తిగాకోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిపార్ట్‌మెంట్ అధికారులు, ఉద్యోగులు కూడా ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ ప్రత్యేక అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారం, డీజీఎం (ఐడీ) ప్రభాకర్ రావు, డీజీఎం (ఎఫ్ అండ్ ఏ) శ్రీమతి నాగలక్ష్మి, ఏరియా సర్వే ఆఫీసర్ రామ్మూర్తి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సుధాకర్, సివిల్ అధికారి శ్రీ వినయ్ సాగర్, నరసింహారావు, గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి లచ్చిరం, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొని రంప తేజవతికి శుభాకాంక్షలు తెలిపారు.

జువెనల్ జస్టిస్ బోర్డ్ ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ కే. శరత్

సిద్దిపేట జిల్లా అక్టోబర్ 31 ప్రజా తీర్పు



శనివారం జిల్లాలో పర్యటించి జిల్లా కేంద్రంలోని సంతోషిమాత ఆలయం దగ్గరలో జువెనైల్ జస్టిస్ బోర్డును ప్రారంభించారు. జిల్లా కోర్టు ఆవరణలో కోర్టు సిబ్బంది మరియు కోర్టుపనుల మీద వచ్చే ప్రజల సౌకర్యార్థం మెడికల్ డిస్పెన్సరీని ప్రారంభించి వసతులను పరిశీలించారు. అనంతరం కోర్టు భవనంలోని మూడో ఫ్లోర్ లో గల కాన్ఫరెన్స్ హాల్లో జ్యుడీషియల్ అధికారులతో జ్యుడీషియరీ రివ్యూ లో పాల్గొన్నారు. శనివారం ఉదయం కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకున్న అనంతరం జిల్లా కేంద్రానికి చేరుకున్న హైకోర్టు జడ్జి జస్టిస్ కె శరత్ కు జిల్లా జడ్జి జి. సుదర్శన్, జిల్లా కలెక్టర్ కే. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ లు పూల బోకే అందించి స్వాగతం పలికారు. పోలీసు వారు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అదనపు జడ్జి జయప్రసాద్, జిల్లా న్యాయ సేవాసాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య, అదన్నపు డిసిపి కుషాల్కర్, బార్ అసోసియేషన్ సభ్యులు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, న్యాయశాఖ, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి.. సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 31 ప్రజాతీర్పు



తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని.. సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్నిజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు. సేవలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కుల, ఆదాయం, నివాసం ఇతర ధృవీకరణ పత్రాల కోసం, రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే అర్జీదారులకు అందుబాటులో ఉండి.. సేవలు అందించాలని సూచించారు. భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి.. పకడ్బందీగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

మై భారత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రగతి మహావిద్యాలయలో నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్, వికసిత్ భారత్ యువ సంవాద్ నిర్వహణ

వినోద్, హైదరాబాద్, అక్టోబర్ 31 ప్రజా తీర్పు,



హైదరాబాద్‌లోని మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ప్రగతి మహావిద్యాలయలో అక్టోబర్ 31, 2026న "నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" అంశంపై నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్, "నో యువర్ వోట్" అంశంపై వికసిత్ భారత్ యువ సంవాద్ కార్యక్రమాలు నిర్వహించారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివాస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించటంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రగతి మహావిద్యాలయ ప్రిన్సిపల్ డాక్టర్ మాధవి లత ప్రారంభోపన్యాసం చేస్తూ... దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్య ప్రాముఖ్యతను స్పష్టం చేశారు. మై భారత్ హైదరాబాద్ జిల్లా యువజన అధికారి (ఇన్‌చార్జ్) శ్రీ గంటా రాజేష్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. దీనిద్వారా మై భారత్ ప్రత్యేకతను తెలియజేశారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ చర్చల ఉద్దేశాలను, ప్రాముఖ్యతను వివరించారు. "నో యువర్ వోట్" అంశంపై యువ ఐకాన్ శ్రీ జి. కార్తీక్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఎన్నికల గురించిన అవగాహన, బాధ్యతాయుతమైన ఓటింగ్, ప్రజాస్వామ్య ప్రక్రియలో క్రియాశీలక భాగస్వామ్యాల ప్రాముఖ్యతను తెలిపారు. "నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" అంశంపై నిపుణులు ప్రసంగించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, ఆరోగ్యకరమైన, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని యువతను ప్రోత్సహించారు. కార్యక్రమంలో భాగంగా నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ, లోక్‌తాంత్రిక్ ప్రతిజ్ఞను శ్రీ మనోజ్ ఖన్నా చేయించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని, పౌర బాధ్యతలను నిర్వర్తించాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య హక్కులు, బాధ్యతలపై యువతకు అవగాహన కల్పించటం, డ్రగ్స్ రహిత జీవనశైలిని ప్రోత్సహించటం, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో క్రియాశీలకంగా పాల్గొనేలా యువతను ఉత్సాహపరచటమే ఈ కార్యక్రమ ఉద్దేశం.

నాణ్యమైన రోడ్డు వేయించాలని గ్రామస్తుల రాస్తారోకో

- గుంతల మయంగా వెల్గటూర్- జగదేవ్ పేట రోడ్డు
- మా ప్రాణాలతో చెలగాటమద్దని జగదేవ్ పేట గ్రామస్తుల కన్నెర్ర

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) అక్టోబరు 31:



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం నుండి జగదేవ్ పేట వెళ్లే రహదారి పూర్తిగా చెల్లాచెదురై గుంతల మయంగా మారడంతో ఈ రహదారిపై ప్రయాణం యమపురికి దారిలా మారిందని జగదేవ్ పేట గ్రామస్తులు ఆరోపిస్తూ వెల్గటూర్ మండల కేంద్రంలోని రాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మా గ్రామం నుండి వెల్గటూర్ మండల కేంద్రానికి విద్యార్థులు,మహిళలు, రైతులు వివిధ అవసరాల కోసం నిత్యం ప్రయాణం కొనసాగించక తప్పదని, కానీ ఈ దారిపై ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం కొనసాగించాల్సిన దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. మా గ్రామానికి నాణ్యమైన రోడ్డు వేయించాలని పలుమార్లు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని, ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు సైతం వినతి పత్రం అందజేసిన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మా గ్రామానికి నాణ్యమైన తారు(డాంబర్) వేయించాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేసి, రాజధాని వరకు విస్తరింపజేస్తామని హెచ్చరించారు. రాస్తారోకోతో రహదారిపై వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, స్థానిక ఎస్సై పి.ఉదయ్ కుమార్ ఆందోళన ప్రదేశానికి వెళ్లి గ్రామస్తులను శాంతింప చేశారు. ఈ కార్యక్రమంలో జగదేవ్ పేట గ్రామస్తులు హనుమంతరావు,భూమేష్ యాదవ్,హరీష్ గౌడ్,ఏరగోకుల శషి కుమార్, క్యాతం షామెల్, బచ్చల తిరుపతి,కొండి ప్రసాద్,సలాది మల్లేష్, ఎండీ.దస్తగిరి,జీవన్ రెడ్డి,బచ్చల రమేష్ లతోపాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



అందుబాటులో ఉండి సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.
- ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) అక్టోబర్ -31

తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని.. సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు. సేవలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ కుల, ఆదాయం, నివాసం ఇతర ధృవీకరణ పత్రాల కోసం, రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే అర్జీదారులకు అందుబాటులో ఉండి.. సేవలు అందించాలని సూచించారు. భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి పకడ్బందీగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.



400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్ర బృందానికి దేశాయిపేట్ లో ఘన సన్మానం

రైతులకు సాగునీరు అందించాలనే సంకల్పం అభినందనీయం: ఉప సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి

(జక్కుల శ్రీకాంత్ ప్రజా తీర్పు ప్రతినిధి) అక్టోబర్ 31

కరీంనగర్ .కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందించాలని, మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు వెంటనే పూర్తి చేసి గోదావరి జలాలను ఎత్తిపోయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్ర బృందానికి చొప్పదండి మండలం దేశాయిపేట్ లో ఘన సన్మానం లభించింది.మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు కొనసాగుతున్న సైకిల్ యాత్ర నాలుగో రోజు నంది మేడారం నుంచి ప్రారంభమై దేసాయిపేట గ్రామం మీదుగా సాగింది. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి యాత్రికులను ఆపి, యాత్ర లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్రధాన బ్యారేజీలు, పంప్‌హౌస్‌లు, రిజర్వాయర్లను సందర్శిస్తూ మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు పూర్తి చేయాలని, కన్నెపల్లి పంపులను ప్రారంభించి గోదావరి జలాలను ఎత్తిపోసి రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ ఈ యాత్ర చేపట్టినట్లు నిర్వాహకులు వివరించారు.రైతుల ప్రయోజనాల కోసం ఇంత సుదీర్ఘమైన సైకిల్ యాత్ర చేపట్టడం అభినందనీయమని ఉప సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి అన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చేస్తున్న ఈ ప్రయత్నం గొప్పదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాత్రికులను ఘనంగా సన్మానించి, యాత్ర విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు.సైకిల్ యాత్ర నిర్వాహకులు బీఆర్ఎస్ గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు బొడ్డు రవీందర్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. రైతుల కోసం చేపట్టిన తమ యాత్రను గుర్తించి ఉప సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సన్మానించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఆయన చూపిన ఆదరణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సైకిల్ యాత్రికులు బొడ్డు రవీందర్, ఉప్పు రాజ్‌కుమార్, కాశీపాక వాసు, ఆరెపల్లి సురేష్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, పారుపల్లి అనిల్, మేకల నవీన్, గుండబోయిన శ్రీనివాస్, అమ్మ కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

నంగునూరు ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్

సిద్దిపేట జిల్లా అక్టోబర్ 31 ప్రజా తీర్పు

నంగునూరు: భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నంగునూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నంగునూరు ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా ఆమె ధైర్యంగా ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ తీసుకున్న నిర్ణయాలు భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని నాయకులు అన్నారు. దేశం కోసం ఆమె చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఎండి ఇమ్రాన్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ చూపిన ధైర్యం, పట్టుదల, నాయకత్వ లక్షణాలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్స్ జీవన్ నాయక్, పిడిచెట్టు ప్రభాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ కరెడ్ల వెంకట్ రెడ్డి, గడ్డం కరుణాకర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, లింగంపల్లి అజయ్, భాను,బోజు. బాబు,శంకరయ్యతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్మీ, సింగరేణిలో విశిష్ట సేవలు

- ఖైరగూడ ఓపెన్ కాస్ట్‌లో సింహాద్రి దంపతులకు ఘన సన్మానం

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు రిపోర్టర్ తాండూర్ మండలం) అక్టోబర్ 31

తాండూర్: బెల్లంపల్లి ఏరియాలోని ఖైరగూడ ఓపెన్ కాస్ట్ గనిలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందుతున్న సీనియర్ టెక్నీషియన్ కోరాడ సింహాద్రి, ఆయన సతీమణిని ఏఐటీయూసీ (సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్) ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దంపతులకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎన్. తిరుపతి మాట్లాడుతూ దేశ రక్షణలో కీలక పాత్ర పోషించే సైన్యంలో సింహాద్రి 25 ఏళ్లపాటు విశిష్ట సేవలందించారని తెలిపారు. అనంతరం సింగరేణి సంస్థలో చేరి తన సేవలతో సంస్థ పురోగతికి తోడ్పడ్డారని కొనియాడారు. సైన్యంలో అలవర్చుకున్న క్రమశిక్షణ, అంకితభావాన్ని సింగరేణిలోనూ కొనసాగిస్తూ మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు. టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తూ క్లిష్ట పరిస్థితుల్లో ఎదురైన అనేక సాంకేతిక సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించి ప్రత్యేక గుర్తింపు పొందారని ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం సింహాద్రి దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీఎం కమిటీ సభ్యులు శేషశైనా రావు, షిఫ్ట్ ఇన్‌చార్జులు పుట్ట అంజయ్య, తుంగల వెంకటేష్, ఫోర్‌మెన్ వినోద్, యూనియన్ కమిటీ సభ్యులు రాజ్‌కుమార్, కె. తిరుపతి, మధు, రవి, ఈ.ఎన్. రాజు, పి. రాజు, గంగయ్య, రమేష్, కోటి, రామ్మూర్తి, విజయ్, కుమార్, కాశెట్టి శ్రీనివాస్, హర్షద్ బాబా, పొన్నం శీను, సహచర కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సరస్వతీ శిశు మందిర్ లో వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 30)

స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఉక్కు మనిషి, భారత తొలి ఉప ప్రధానమంత్రి, దేశ ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్య మోర రణదీర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన కీలక పాత్రను, స్వాతంత్ర్యం అనంతరం సంస్థానాల విలీనంలో చూపిన నాయకత్వ పటిమను విద్యార్థులకు వివరించారు. దేశ సమగ్రత, ఐక్యత, క్రమశిక్షణ, జాతీయ భావన వంటి విలువలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆచార్యులు సూచించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్ కొత్తూరి ముకుందం గట్టు రాంప్రసాద్ నడిపెల్లి దీన్ దయాల్ రావు ఎలగందల శ్రీనివాస్ పులాల శ్యామ్ అప్పిడి వకుళా దేవి తాటిపర్తి రాజేశ్వర్ రావు ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

కమిషనర్ ఆదేశాలకే సవాలా.? కూల్చివేతల తర్వాత మళ్లీ నిర్మాణాలు

- సెటిలర్స్ ఫోరం అధ్యక్షుడు కత్తి వెంకట్ రెడ్డి నిలదీత!
- టౌన్ ప్లానింగ్ నజర్‌లోనా?.. బోడుప్పల్ సర్కిల్ లో అక్రమ షెడ్ల జోరు!



మేడిపల్లి,అక్టోబర్ 31. (ప్రజాతీర్పు)



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ కట్టడాలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించినప్పటికీ, బోడుప్పల్ సర్కిల్‌లో అక్రమ షెడ్ల నిర్మాణాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు కూల్చివేతలు జరుగుతున్నా, మరోవైపు మళ్లీ నిర్మాణాలు చేపడుతుండటం చర్చనీయాంశంగా మారింది. అంబేద్కర్ విగ్రహం నుండి చిల్కనగర్ రహదారి కట్ట మైసమ్మ వైన్స్ ఏరియాలో, గాయత్రి హిల్స్ కాలనీలో అక్రమ షెడ్లు వెలుస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గాయత్రి హిల్స్‌లో గతంలో కూల్చివేసిన షెడ్ వద్ద మళ్లీ నిర్మాణం ప్రారంభం కావడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సెటిలర్స్ ఫోరం అధ్యక్షుడు కత్తి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, కమిషనర్ ఆదేశాలు క్షేత్రస్థాయిలో ఎందుకు అమలు కావడం లేదని, డిప్యూటీ కమిషనర్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ షెడ్లపై సమగ్ర విచారణ చేపట్టి,కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎల్‌నినో ప్రభావంతో పౌరసరఫరాలకు ముప్పు?

- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఐదు నెలల బఫర్ నిల్వలే.. రబీ దిగుబడులు తగ్గితే రేషన్ బియ్యానికి కొరత ఏర్పడే ప్రమాదం

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 31

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పౌరసరఫరాల వ్యవస్థపై ఎల్‌నినో ప్రభావం పడే అవకాశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న బఫర్ నిల్వలు మరో ఐదు నెలల అవసరాలకు మాత్రమే సరిపోతాయని అంచనా. రానున్న రబీ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో పంట దిగుబడులు తగ్గితే ప్రభుత్వ ధాన్యం సేకరణపై ప్రభావం పడే అవకాశం ఉంది. దీంతో భవిష్యత్తులో రేషన్ బియ్యం సరఫరాలో కొరత ఏర్పడే ప్రమాదం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు అధిక ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తే, ప్రభుత్వ కొనుగోళ్లకు ధాన్యం లభ్యత తగ్గే అవకాశం ఉంది. ఫలితంగా పౌరసరఫరాల శాఖకు అవసరమైన బియ్యం నిల్వలను సమకూర్చుకోవడం సవాలుగా మారవచ్చు.

నెలకు 19,885 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 11.17 లక్షల రేషన్ కార్డుల ద్వారా ప్రతి నెలా 19,885 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ జరుగుతోంది. ఇంత భారీ స్థాయిలో బియ్యం అవసరం ఉండటంతో నిల్వలు తగ్గితే పేద, మధ్యతరగతి కుటుంబాలపై ప్రభావం పడే అవకాశం ఉంది.



హాస్టళ్లు, అంగన్‌వాడీలకూ సరఫరా కష్టాల భయం

రేషన్ దుకాణాల ద్వారా జరిగే బియ్యం పంపిణీతో పాటు ప్రభుత్వ హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు అందించే ఆహార ధాన్యాల సరఫరాపైనా ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. రబీ దిగుబడులు తగ్గడం, ప్రభుత్వ ధాన్యం సేకరణ మందగించడం వంటి పరిస్థితులు ఏర్పడితే పౌరసరఫరాల వ్యవస్థపై అదనపు భారం పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాబోయే సీజన్‌లో ధాన్యం సేకరణ, బఫర్ నిల్వల నిర్వహణపై అధికారులు ముందస్తు ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉంది. ప్రజా పంపిణీ వ్యవస్థకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన బియ్యం నిల్వలను సమకూర్చుకోవడం కీలకంగా మారింది.



ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

కోరుట్ల అక్టోబర్ 31 ప్రజాతీర్పు

భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బాలాజీ రోడ్ రామ్‌నగర్ చౌరస్తాలో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కస్తూరి లక్ష్మీనారాయణ, మాడవేణి నరేష్ మాట్లాడుతూ భారతదేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు పటేల్ అని కొనియాడారు. ఆయన జీవితం నేటి తరానికి దేశభక్తి, కర్తవ్యనిష్ఠ, ఐక్యతకు గొప్ప స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపల్లి సాగర్, మేకల గణేష్, ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ, తాళ్లపెల్లి శ్రీనివాస్, గోనెల రాజశేఖర్, కార్యదర్శులు బాల్క ప్రేమ్ సాగర్, చిట్యాల రాజేంద్ర కుమార్, నారవేణి విజయ్, ఒళ్లజి నాగేష్, రాధారావు సత్యనారాయణ, ఉప్పులూటి రాఘవులు, గోనె రాజారాం, సీనియర్ నాయకులు సాడిగే మహేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు దమ్మ సంతోష్ రెడ్డి, దళిత మోర్చా అధ్యక్షుడు బెక్కం అశోక్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మామిడి మల్లేష్ రెడ్డి, బీజేవైఎం జిల్లా మీడియా కో-కన్వీనర్ దామా శ్రావణ్ కుమార్‌తో పాటు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల విజేతలకు ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాల ప్రదానం

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, పోలీస్ అధికారులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా సైబర్ నేరాలు, గంజాయి వంటి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళలు మరియు బాలల భద్రత, రోడ్డు భద్రత వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల దృష్టికి వచ్చిన అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి విక్రయాలు, సైబర్ నేరాలకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. పోలీస్ ఫ్లాగ్ డే పోలీస్ అమరవీరుల త్యాగాలను, ప్రజల రక్షణ కోసం పోలీసులు అందిస్తున్న సేవలను గుర్తుచేసుకునే ముఖ్యమైన సందర్భమని తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని అభినందిస్తూ, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, వర్టికల్ డీఎస్పీ రెహమాన్, పోలీస్ అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.



సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు

- వ్యాపార సంస్థల్లో మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు.. రూ.16 వేల జరిమానా

కోరుట్ల అక్టోబర్ 31 ప్రజాతీర్పు

పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర ఆదేశాల మేరకు పట్టణంలోని బిర్యానీ సెంటర్లు, టిఫిన్ సెంటర్లు, స్వీట్ హౌస్‌లలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తున్నట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకోవడంతో పాటు సంబంధిత వ్యాపారులకు మొత్తం రూ. 16 వేల జరిమానా విధించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే పర్యావరణ నష్టాలపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. అలాగే ట్రేడ్ లైసెన్స్‌లను రెన్యువల్ చేసుకోని దుకాణదారులకు వెంటనే రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నిషేధించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపారులు వెంటనే లైసెన్స్ పొందాలని సూచించారు. అలాగే వ్యాపార సంస్థల నుంచి వెలువడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేర్వేరుగా విభజించి, దుకాణాల వద్దకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై ఎస్ డబ్ల్యు ఎం-2026 నిబంధనల ప్రకారం జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, హేమంత్, మున్సిపల్ జవాన్లు చిట్యాల రమేష్, చంద్రప్రకాష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హుస్నాబాద్ అక్టోబర్ 31 రవీందర్ ప్రజా తీర్పు

చిగురుమామిడి మండలం సుందరగిరి ఏఐటీయూసీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 107వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మికులు కష్టపడి పని చేస్తేనే అందరికీ పనులు సమకూర్తున్నాయని, కాబట్టి కార్మికులు సంఘటితమై ఏకతాటిపై ఉండాలన్నారు. ఇందులో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు. గందె కొమురయ్య జెండా ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఎనగందుల రాజు. మండల కౌన్సిల్ సభ్యులు తాళ్లపల్లి చంద్రయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి గారు, మరియు కార్మికులు జేరిపోతుల శ్రీనివాస్, మావురపు శ్రీనివాస్, గిరబోయిన సంపత్, పుట్ట మహేష్, గందె రాజయ్య మరియు ఇంకా తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

పోచంపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

- కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలి: చిలుక రాజనర్సు

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 31

తాండూర్ : తాండూర్ మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో ప్రతి నెల చివరి తేదీన నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) శుక్రవారం నిర్వహించారు. మాదారం గ్రామ సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిలుక రాజనర్సు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, కుల వివక్షను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు, వివక్షకు పాల్పడిన సందర్భాల్లో రక్షణ కల్పించే ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్) నిరోధక చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కుల వ్యవస్థ నిర్మూలన, సామాజిక న్యాయం, ఎస్సీ, ఎస్టీ చట్టాలు, ప్రభుత్వ అధికారులు అందించే సేవలు, ప్రజల హక్కులు తదితర అంశాలపై గ్రామస్థులకు వివరించారు.



సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో ఎస్సీ, ఎస్టీలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎలాంటి వివక్షకు, వెనుకబాటుతనానికి గురికాకుండా రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య ద్వారా జ్ఞానం, సామాజిక గౌరవం లభిస్తాయని, ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. గ్రామంలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలు ఉంటే రెవెన్యూ, పోలీస్ అధికారులు, సంబంధిత కమిటీ సభ్యుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని అన్నారు. అనంతరం గ్రామ ప్రజల సమక్షంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, తాండూర్ మండల ఆర్ఐ పద్మజ, పంచాయతీ కార్యదర్శి శ్రీవాణి, వార్డు సభ్యులు గొర్లపల్లి బాణేష్, కాంగ్రెస్ నాయకులు జోరిగల రమేష్, ఆసంపల్లి శ్రీనివాస్, సిరికొండ సత్యనారాయణ, బొడ్డు సతీష్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

డెమోక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నర్సంపేటలో న్యాయ విజ్ఞాన సదస్సు

- పాల్గొన్న మండల న్యాయ సేవాధికార సంస్థ కమిటీ సభ్యులు. డి ఎచ్ ఆర్ సి జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్

నర్సంపేట అక్టోబర్ 31 ప్రజా తీర్పు ప్రతినిధి



వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ఢఫోడిల్స్ హైస్కూల్ ఆడిటోరియంలో డెమోక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు సూచన మేరకు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల న్యాయ సేవాధికార సంస్థ కమిటీ సభ్యులు లీగల్ ఎయిడ్ కౌన్సిల్, అడ్వకేట్ డి. సాంబయ్య, లోక్ అదాలత్ మెంబర్, అడ్వకేట్ టి. సునీత ప్యానల్ అడ్వకేట్ ఎన్ రమేష్, అడ్వకేట్ ఎ. సుధీర్, ల సమక్షంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఢఫోడిల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ చింతల నరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యక్తులు మాట్లాడుతూ బాలలపై జరిగే వేధింపులు, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థతో పాటు బాలికలపై జరిగే వేధింపులకు వ్యతిరేకంగా బాల బాలికలకు ఈ అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. బాల బాలికలకు రక్షణకు సంబంధించిన చట్టాలు, హక్కులు బాధ్యతలు, భద్రత పట్ల ఎలా ఉండాలో వివరించారు. విద్యార్థులకు ఏదైనా సమస్యలు, వేదింపులను ఎదుర్కొన్నప్పుడు ఏ మాత్రం భయపడకుండా తల్లిదండ్రులకు గాని ఉపాధ్యాయులకు గాని లేదా సంభందిత తెలియజేయాలని సూచించారు. అదే విధంగా విద్యార్థిని, విద్యార్థులకు న్యాయ వ్యవస్థ పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు ఈ మండల న్యాయ సేవాధికార సంస్థ న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. డి హెచ్ ఆర్ సి జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్య, సామాజిక బాధ్యతతో పాటు చట్టాల గురించి అవగాహన ఏర్పడుతుందని అన్నారు. నేటి బాలలే రేపటి బాధ్యతాయుతమైన పౌరులుగా సమాజానికి దోహదపడతారని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డెమోక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు భేతి భాస్కర్, జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, చెన్నారావుపేట మండల చైర్మన్ బర్ల యాకయ్య, నర్సంపేట పట్టణ సెక్రటరీ గాండ్ల శ్రీనివాస్, నర్సంపేట పట్టణ యూత్ చైర్మన్ గోపగాని నాగరాజు, కమిటీ సభ్యులు వడిచర్ల రమేష్ లతో పాటు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జలసిరి పనులు ముమ్మరంగా చేపట్టాలి

- ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయించాలి...

ఎంపీడీఓలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ ప్రజాతీర్పు సిరిసిల్ల) అక్టోబర్ 31



తెలంగాణ జలసిరి కింద నీటి సంరక్షణ పనులను పెద్ద సంఖ్యలో చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తెలంగాణ జలసిరి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, వీబీజీ రామ్ జీ పనులపై జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, హౌసింగ్ ఏఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

పనులు వేగంగా చేయాలి

భూగర్భ జలాల వృద్ధికి వీబీ జీ రామ్ జీ లో భాగంగా తెలంగాణ జలసిరి కింద జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని రెసిడెన్షియల్, ఇతర విద్యాలయాల్లో ఇంకుడు గుంతల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ .. పనులు చేయించాలని సూచించారు. జిల్లాలో పంట కోతలు ముగిసిన వెంటనే పామ్ పాండ్ పనులు రైతులు మొదలుపెట్టేలా అవగాహన కల్పించి పనులు చేయించాలని స్పష్టం చేశారు. వీబీజీ రామ్ జీ లో తెలంగాణ జలసిరి కింద చేపట్టిన పనుల వివరాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీయగా.. ఇప్పటి వరకు ఫామ్ ఫాండ్ లు 82 పూర్తి అయ్యాయని, బోర్ వెల్ రీచార్జ్ నిర్మాణాలు 102, మ్యాజిక్ సోక్ పిట్లు 237, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ నిర్మాణాలు 18 పూర్తి అయ్యాయని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా పనులను జిల్లాలోని అన్ని మండలాల్లో యుద్ధప్రాతిపదికన చేపట్టేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని డీఆర్డీఓ పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ఆరా

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో మొదటి దశలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితి, ప్రారంభమైన నిర్మాణాలు, పూర్తయిన ఇండ్ల వివరాలను మండలాల వారీగా అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3,969 ఇండ్ల నిర్మాణం పూర్తి అయిందని వెల్లడించారు. ముగ్గు పోసిన వారికి ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. రెండో దశలో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, అర్హత కలిగిన లబ్ధిదారుల వివరాలను ఆరా తీశారు. ప్రతి ఇంటి నిర్మాణం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

వీబీ జీ రామ్ జీ కింద...

వీబీ జీ రామ్ జీ కింద జిల్లాలో 167 వీఓ భవనాల పనులు మొదలు పెట్టగా, 34 పూర్తి అయ్యాయని, మిగతా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీ భవనాలు 92 చేపట్టగా 35 నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. అంగన్వాడి భవనాలు 94 చేపట్టగా.. ఇప్పటివరకు 12 పూర్తయ్యాయని మిగతా భవనాల పనులు పురోగతిలో ఉన్నాయని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, ఇంచార్జి హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఖాజా ముజాఫరుద్దీన్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ గుండ్ల చెరువుకు పూర్వవైభవం వచ్చేనా?

- ఆక్రమణల చెరలో ప్రాచీన జలవనరు.. స్పందించని అధికార యంత్రాంగం!
- చెరువును కాపాడాలని రైతులు, మత్స్యకారుల డిమాండ్.. ఆక్రమణలు తొలగించాలని వినతి

హుజూరాబాద్, అక్టోబర్ 31 ప్రజాతీర్పు ప్రతినిధి,

హుజూరాబాద్ పట్టణ శివారులోని జమ్మికుంట రోడ్డులో ఉన్న ప్రాచీన జలవనరు గుండ్ల చెరువు ఆక్రమణలకు గురైందన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఒకప్పుడు వర్షపు నీటితో కళకళలాడుతూ పరిసర ప్రాంతాల వ్యవసాయానికి, మత్స్యకారుల జీవనోపాధికి ఆధారంగా నిలిచిన ఈ చెరువు నేడు ఆక్రమణల కారణంగా తన ఉనికిని కోల్పోయే ప్రమాదంలో ఉందని రైతులు, మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుండ్ల చెరువును పరిరక్షించి పూర్వవైభవం తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు.

ఫలించిన ఆక్రమణల ఆరోపణలు?

ప్రభుత్వ రికార్డుల ప్రకారం గుండ్ల చెరువు 40 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. చెరువు శిఖం పరిధిలో విలువైన భూములు ఉండటంతో కొందరు వాటిని ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు వినియోగించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొన్ని చోట్ల శాశ్వత నిర్మాణాలు చేపట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. గతంలో ఈటల రాజేందర్ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలోనూ చెరువు ఆక్రమణలకు గురైనట్లు ప్రచారం జరిగినప్పటికీ, ఈ ఆరోపణలపై అధికారిక విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

వందల ఎకరాలకు సాగునీరు.. మత్స్యకారులకు జీవనాధారం

గుండ్ల చెరువుకు మోడల్ చెరువు నుంచి వర్షపు నీరు, సాగునీరు చేరుతుందని స్థానికులు చెబుతున్నారు. ఈ చెరువు కింద సుమారు 300 నుంచి 400 ఎకరాల వరకు వ్యవసాయ భూములు సాగులో ఉన్నట్లు అంచనా. చెరువు నీటిపై ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తుండగా, మత్స్యకారులు చేపల వేట ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. ఇలాంటి ప్రాధాన్యత కలిగిన జలవనరు ఆక్రమణలకు గురైతే వ్యవసాయంతో పాటు మత్స్యకారుల ఉపాధిపైనా ప్రభావం పడే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పరిరక్షణ కమిటీగా ఒక్కటైన రైతులు

గుండ్ల చెరువును కాపాడుకునేందుకు స్థానిక రైతులు ఏకమై పరిరక్షణ కమిటీగా ఏర్పడ్డారు. చెరువు ఆక్రమణలను తొలగించి, రైతులు, మత్స్యకారులకు న్యాయం చేయాలని కోరుతూ ఇటీవల అధికారులకు వినతిపత్రం సమర్పించారు. చెరువు పరిధిని సమగ్రంగా సర్వే చేసి, ప్రభుత్వ రికార్డుల ప్రకారం అసలు విస్తీర్ణాన్ని గుర్తించి, పక్కా హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. చెరువులోకి మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి ప్రవాహ మార్గాలకు అడ్డంకులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

అధికార పార్టీ, అధికార యంత్రాంగం స్పందించేనా?

గుండ్ల చెరువు పరిరక్షణపై రైతులు, మత్స్యకారులు గళమెత్తుతున్న నేపథ్యంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. చెరువు భూముల రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారణ అయితే చట్టప్రకారం వాటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై స్పందించి చెరువును రక్షించేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దశాబ్దాల చరిత్ర కలిగిన గుండ్ల చెరువు భవిష్యత్తు ఇప్పుడు అధికారుల చర్యలపైనే ఆధారపడి ఉందని స్థానికులు భావిస్తున్నారు. రైతుల వినతులకు స్పందించి చెరువును కాపాడుతారా? ఆక్రమణలను తొలగించి పూర్వవైభవం తీసుకొస్తారా? లేక సమస్యను అలాగే వదిలేస్తారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

ఆగండి - ఆలోచించండి - ధృవీకరించండి

- సైబర్ మోసాలకు బాధితులుగా మారకండి"

జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ ఐపీస్

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



ప్రజలను సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తం చేయడమే లక్ష్యంగా ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకెన్ ఐపీస్ ఆదేశాల మేరకు ములుగు పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు ప్రజలకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, ఫేక్ కాల్స్, నకిలీ వెబ్‌సైట్లు, అనుమానాస్పద లింకులు, డిజిటల్ అరెస్టు పేరుతో జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ మొబైల్ ఫోన్లకు వచ్చే అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు అడిగితే ఓటీపీ , ఎటిఎం పిన్ , యూపీఐ పిన్ , గుర్తుతెలియని లింక్స్,బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించవద్దని సూచించారు. అత్యవసరంగా డబ్బులు పంపాలని ఒత్తిడి చేసే వ్యక్తుల మాటలు నమ్మకుండా ముందుగా వాస్తవాలను ధృవీకరించుకోవాలని తెలిపారు. సైబర్ మోసగాళ్లు కొత్తకొత్త పద్ధతుల్లో ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నందున ప్రతి ఒక్కరూ ఏదైనా అనుమానాస్పద కాల్ లేదా సందేశం వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా ఆగాలి ఆలోచించాలి , నిజానిజాలను పరిశీలించాలి అని సూచించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయాలని లేదా సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు సీఐ దారం సురేష్, ములుగు స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకటేష్, వెంకటాపురం ఎస్‌హెచ్ఓ చల్లా రాజు, ఎస్ ఐ బుట్ట చంద్రశేఖర్,ఎస్ఐ రుచిత్ర, ఎస్ఐ సాయికృష్ణ,సైబర్ సెక్యూరిటీ ఇంచార్జ్ కానిస్టేబుల్ శ్రీకాంత్ విద్యార్థిని విద్యార్థులు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



పరుగు పందెంలో దూసుకెళ్లిన గీతాంజలి విద్యార్థి గుగులోతు దీప

నర్సంపేట అక్టోబర్ 31 ప్రజా తీర ప్రతినిధి కృష్ణ

విద్యా విధానంలోనే కాదు క్రీడారంగంలోనూ తనదైన ప్రత్యేకతను చాటుతుంది గీతాంజలి విద్యా సంస్థ ఎస్ జి ఎఫ్ ఐ సంస్థ వారు నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పరుగు పందెంలో పాల్గొన్న గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న గుగులోతు దీప తన తోటి పోటీపడిన ప్రత్యర్థులను వెనక్కి నెట్టి అండర్ 17 ఇయర్స్ 800 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో మరియు 1500 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానంలో నిలిచి పథకాలు సాధించింది.అంతే కాకుండా నవంబర్ నెలలో జరగబోయే రాష్ట్ర స్థాయి పరుగు పందెం పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పర్చిన అభినందన కార్యక్రమంలో మాట్లాడిన పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ వజ్రం ఎప్పుడు రాయి రూపంలోనే ఉంటుందని దానిని సాన పెడితే దాని విలువ మరింత పెరుగుతుందని అలాగే ప్రతి వ్యక్తిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుందని దానిని గుర్తించి ఆ రంగంలో కష్టపడితే ఫలితాలు ఇలాగే అద్భుతంగా ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాఠశాల తరఫున పరుగుపందెంలో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన దీపతను ఉపాధ్యాయ బృందం హర్షద్వారాలతో అభినందించారు.



పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) అక్టోబర్ 31:

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలోని శాతవాహన జిన్నింగ్ మిల్ లో సీసీఐ (జజ×) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు పండించిన పత్తికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోళ్లు చేపట్టాలని సీసీఐ అధికారులకు సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పత్తి కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ, అర్హులైన రైతులందరికీ న్యాయం జరిగేలా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీసీఐ అధికారులు, తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, వ్యవసాయ విస్తరణాధికారిణి కె. మౌనిక, సర్పంచ్ లు జీరెడ్డి మహేందర్ రెడ్డి, కొంగల జగదీశ్వర్ రెడ్డి, దర్శనాల నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గెల్లు శేఖర్, కందికట్ల రాజేశం, నాయకులు పోలోజు శ్రీనివాస్, మెరుగు మురళి, పూదరి రమేష్,ఆవుల తిరుపతి, కొమ్ము రాంబాబు, సముద్రాల రమేష్ గుప్తా,బాలసాని మల్లేశం, గుర్రాల శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గాయత్రి హిల్స్‌లో కూల్చివేతకు సవాల్.. మళ్లీ అక్రమ షెడ్డు!

- అధికారుల తీరుపై బీఆర్ఎస్ ఫైర్..తక్షణ కూల్చివేతకు మంద సంజీవరెడ్డి డిమాండ్!
- మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుల నిరసన.. అక్రమ నిర్మాణంపై నిలదీత!

మేడిపల్లి, అక్టోబర్ 31.(ప్రజాతీర్పు)

బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. గతంలో ఫిర్యాదు చేయడంతో అధికారులు కూల్చివేసిన నిర్మాణాన్ని తిరిగి చేపట్టడంపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పలువురు పార్టీ నాయకులు గాయత్రి హిల్స్ కాలనీ లో నిర్మాణంలో ఉన్న షెడ్డు వద్దకు చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఫిర్యాదు మేరకు కూల్చివేసిన షెడ్డు తిరిగి నిర్మాణం కావడం వెనుక కొందరు అధికారులు, నాయకుల కుమ్మక్కు వ్యవహారం ఉందనే అనుమానాలను వ్యక్తం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఈ నిర్మాణంపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.అక్రమ నిర్మాణాలకు ఎవరి అండదండలు ఉన్నా ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. వెంటనే డిప్యూటీ కమిషనర్ స్పందించి నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో కూల్చివేయడంతో పాటు, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, కొత్త చక్రపాణి గౌడ్, సీనియర్ నాయకులు మిట్టపల్లి సురేందర్ రెడ్డి, తాల్క శత్రుఘ్న, రాజిరెడ్డి, చింతకుంట్ల బిక్షపతి, గోరే బాయ్, బింగి శ్రీకాంత్ యాదవ్, కృష్ణ గౌడ్, దేవానంద్, సురేందర్ సింగ్, శివకుమార్, ప్రదీప్ రెడ్డి, నర్సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మహిళా సంఘం భవన నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు

మహిళా సంఘం సభ్యులకు ప్రొసీడింగ్ కాపీ అందజేత

(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్)అక్టోబర్31

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామ మహిళల చిరకాల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, మహిళా సంఘం భవన నిర్మాణానికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ అరవింద్ ధర్మపురి గారి ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ మేరకు భవన నిర్మాణానికి సంబంధించిన అధికారిక ప్రొసీడింగ్ కాపీని బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి మహిళా సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డా. బోగ శ్రావణి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి, మహిళలకు సమావేశాలు నిర్వహించుకోవడానికి ప్రత్యేక భవనం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా సహకారం అందించిన ఎంపీ శ్రీ అరవింద్ ధర్మపురి గారికి మహిళా సంఘం సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల అవసరాలను గుర్తించి, గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులను అందుబాటులోకి తీసుకురావడంలో ఎంపీ గారి కృషి కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షులు ఆకుల మహేష్,మండల ప్రధాన కార్యదర్శి వట్టిమల్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కోల శంకర్, కంటే భూమేష్, రవి కిరణ్, ఆర్మూర్ రెడ్డి,ఇద్దం గంగిరెడ్డి, ఏనుగంటి హరీష్,మక్కాల సాయి,బోయిని నరేందర్ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



సంస్థానాల విలీనంతో భారత ఐక్యతకు పునాది వేసిన పటేల్

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అనేక సంస్థానాలుగా విడిపోయిన భారతదేశాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన పాత్ర చరిత్రలో ప్రత్యేకమైనది. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత పేర్కొన్నారు. పటేల్ జయంతి, జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం సంస్థానాల విలీనంలో పటేల్ కీలక పాత్ర పోషించి, దేశ ఐక్యతకు బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. ఆయన సేవలు ప్రతి భారతీయుడికీ గర్వకారణమని పేర్కొంటూ, జాతీయ సమగ్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర్ రావు, ఏసీపీలు మధుసూదన్, జానీ నరసింహులు, ఏఆర్ అదనపు డీసీపీలు సురేష్, శ్రీనివాస్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు

- దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం:
- ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం
- దేశ ఐక్యత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం
- పోలీసు అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరిష్ ఐపీఎస్

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏబీ ఫంక్షన్స్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, డీఎస్పీలు తిరుపతిరావు, శ్రీనివాస్, విజయ్ ప్రతాప్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించి ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని వందలాది సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి, అఖండ భారత నిర్మాణానికి పటిష్టమైన పునాదులు వేసిన గొప్ప నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పేర్కొన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆయన ప్రదర్శించిన దూరదృష్టి, ధైర్యం, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకత అని, కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. దేశ ఐక్యత, సమగ్రత, అంతర్గత భద్రతను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఈ విషయంలో పోలీసు శాఖ మరింత నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. అనంతరం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తామని, ప్రజలందరిలో సోదరభావం, ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణలో లయన్స్ క్లబ్ ముందడుగు

- కాప్రా ఏఎస్ రావు నగర్‌లో మెగా ఆరోగ్య శిబిరం,
- మహిళలకు ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం విజయవంతం

వినోద్, హైదరాబాద్, అక్టోబర్ 31 ప్రజా తీర్పు,



డాక్టర్ ఏ. ఎస్. రావు గారి వర్ధంతి సందర్భంగా సమాజ సేవకు అంకితమైన లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా ఏఎస్ రావు నగర్ మరియు

డాక్టర్ ఎ ఎస్ రావు నగర్ సంక్షేమ సంఘం నిర్వహించిన మెగా ఉచిత ఆరోగ్య శిబిరం, మహిళల ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కాప్రా ఏఎస్ రావు నగర్‌లోని లైబ్రరీ భవనంలో శనివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడం, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం, వివిధ ఆరోగ్య సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించడం ఈ శిబిరం ప్రధాన లక్ష్యాలుగా నిలిచాయి. (వీచీజీ)ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ అండ్ రీజినల్ క్యాన్సర్ సెంటర్, యశోద హాస్పిటల్స్, ఎం ఎస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్, ఆర్యాస్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ సహకారంతో వివిధ వైద్య విభాగాలకు సంబంధించిన సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా (320జ) గవర్నర్ లిలయన్ కల్లెం కృష్ణారెడ్డిలి ముఖ్య అతిథిగా విచ్చేసి సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో లయన్స్ క్లబ్బులు నిరంతరం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా (వీణ 320 రాజ×ఖీ) కోఆర్డినేటర్ లయన్ కె. హరీష్ రెడ్డి, ఇమ్మీడియట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మరియు మల్టిపుల్ కౌన్సిల్ ట్రెజరర్ లయన్ కె. ఇన్నారెడ్డి, ప్రథమ వైస్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ సురేష్ కుమార్ మండా, ద్వితీయ వైస్ జిల్లా గవర్నర్ లయన్ గుంటుక శేఖర్ రెడ్డి జిల్లా చీఫ్ అడ్వైజర్ (ఝణ+) లయన్ సి. వెంకట్ నారాయణ రెడ్డి, జిల్లా కార్యక్రమాల ముఖ్య సలహాదారు (ఝణ+) లయన్ పి. సూర్యనారాయణ, సేవా కార్యక్రమాల సలహాదారు ఝణ+ లయన్ డాక్టర్ వి. కృష్ణ ప్రసాద్ తదితర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లయన్ కల్లెం మోహన్ రెడ్డి, జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ లయన్ ములవర్తి శ్రీనివాసరావు, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ లయన్ గుడిగంట్ల రాములు, రీజియన్ చైర్‌పర్సన్ లయన్ ఆర్. శ్రీనివాస్ రెడ్డి, జోన్ చైర్‌పర్సన్ లయన్ వి. జ్యోతిర్మయి చారి , లయన్ నాగన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. అదనంగా లయన్ పజ్జూరి పవని రెడ్డి, లయన్ నాంపల్లి రూపా రెడ్డి, లయన్ కె. లక్ష్మీమూర్తి బీరం సావిత్రి తదితరులు హాజరై కార్యక్రమానికి తమ సహకారాన్ని అందించారు. జిల్లా (+ఝ) కోఆర్డినేటర్ లయన్ కేసరి శ్రీనివాస్ రెడ్డి, క్యాన్సర్ అవేర్‌నెస్ అండ్ స్క్రీనింగ్ క్యాంపుల జిల్లా కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ సి. కృష్ణవేణి, మెగా హెల్త్ క్యాంపుల జిల్లా కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ జె. రాము రెడ్డి కార్యక్రమ సమన్వయంలో కీలక బాధ్యతలు నిర్వహించారు. శిబిరంలో మహిళలకు క్యాన్సర్, ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించిన అవగాహన కల్పించడంతో పాటు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల వ్యాధులను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని వివరించారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి వైద్య సేవలతో పాటు ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. కుటుంబ బాధ్యతలను నిర్వర్తించే మహిళలు తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని కూడా సమానంగా చూసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని ప్రజోపయోగకరమైన సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. జిల్లా +ఝ కోఆర్డినేటర్ లయన్ కేసరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా ఏఎస్ రావు నగర్ అధ్యక్షురాలు లిలయన్ వసంత లక్ష్మి, కార్యదర్శి లిలిలయన్ కేసరి స్వాతిలి, పిడిజి లయన్ కె ఎన్ రెడ్డి, గండు రవికుమార్ యాదవ్, శ్రీలత క్లబ్ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.



జాతీయ ఐక్యతా స్ఫూర్తితో ఏక్తా రన్ ఉక్కు మనిషి పటేల్‌కు ఘన నివాళి

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

జాతీయ ఐక్యతా దినోత్సవం, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏక్తా రన్ ఉత్సాహంగా సాగింది. ఏజే పెడల్స్ సహకారంతో శనివారం హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నుంచి ఈ పరుగును నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ ఏక్తా రన్‌ను ప్రారంభించడంతో పాటు స్వయంగా పరుగులో పాల్గొని విద్యార్థులు, వాకర్స్‌ను ప్రోత్సహించారు. 5, 10 కిలోమీటర్ల విభాగాల్లో నిర్వహించిన ఈ పరుగు పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నుంచి గోపాలస్వామి ఆలయం వరకు కొనసాగి తిరిగి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు చేరుకోవడంతో ముగిసింది. ట్రైసిటీ పరిధిలోని వివిధ కళాశాలల విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, ఏజే పెడల్స్ ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమగ్రత, ఐక్యత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఏక్తా రన్ ద్వారా జాతీయ ఐక్యతా స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి, శారీరక దృఢత్వంపై అవగాహన కల్పించవచ్చని తెలిపారు. పరుగు పోటీల్లో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విజేతలకు పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత బహుమతులు అందజేశారు. జాతీయ ఐక్యతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యతని, ఐక్యత, క్రమశిక్షణతో దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అడిషనల్ డీసీపీ (పరిపాలన) రాయల ప్రభాకర్ రావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, ఏఆర్ విభాగం అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజల ఇబ్బందులను గుర్తించి బొంకూరు గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన మంత్రివర్యులు ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసిన సర్పంచ్

(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) అక్టోబర్31

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం బొంకూరు గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక గ్రామ ప్రజలు ప్రయాణాల విషయంలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ ముల్కల శిరీష శ్రీనివాస్ గారు తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెంటనే ఆర్టీసీ డీఎం గారితో మాట్లాడి, బొంకూరు గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించి, గ్రామ ప్రజలకు ప్రయాణ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజల సమస్యను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకున్నందుకు సర్పంచ్ ముల్కల శిరీష శ్రీనివాస్ గారు ఉప సర్పంచ్ శ్రీధర్ సోషల్ మీడియా ఇన్ఛార్జి కనపర్తి ప్రవీణ్ రావు ప్రసాద్ రావు క్యాస సాగర్ బెల్లం గంగారం మాదాసు గంగారం కోయడ అంజి సాంబార్ వెంకన్న సంద గణేష్ సాయివేణి రాజన్న బలిజపల్లి లచ్చన్న మరియు బొంకూరు గ్రామ ప్రజలు తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి, ఆర్టీసీ డీఎం గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహబూబాబాద్ లో భారీ ఫ్లాష్ వాక్

- జాతీయ సైబర్ సెక్యూరిటీ అవగాహన మాసోత్సవానికి ఘన ముగింపు
- విద్యార్థులు, యువత, ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ ర్యాలీ –
- సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే అసలైన రక్షణ
- జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



జాతీయ సైబర్ సెక్యూరిటీ అవగాహన మాసోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ముగింపుగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలో భారీ సైబర్ సెక్యూరిటీ ఫ్లాష్ వాక్ (ర్యాలీ) నిర్వహించారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ పాల్గొని విద్యార్థులు, యువత, ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఈ ఫ్లాష్ వాక్‌లో పాల్గొన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్ నుంచి మూడుకోట్ల సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. విద్యార్థులు, యువత చేతుల్లో టార్చ్‌లైట్లు, సైబర్ భద్రతపై అవగాహన కల్పించే నినాదాలతో కూడిన ప్లకార్డులు పట్టుకొని ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ‘ఝాబంవ, థింక్ , వెరిఫై’ సైబర్ హెల్ప్‌లైన్ 1930’, ‘ డిజిటల్ అరెస్ట్ వంటి నినాదాలతో ప్రజలకు సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత సైబర్ భద్రతా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చట్టంలో ‘డిజిటల్ అరెస్ట్’ అనే విధానం లేదని, పోలీసులమని, సీబీఐ, ఇతర దర్యాప్తు సంస్థల అధికారులమని ఫోన్ చేసి డిజిటల్ అరెస్ట్ పేరుతో భయభ్రాంతులకు గురిచేసే వ్యక్తులను నమ్మవద్దని స్పష్టం చేశారు. అలాంటి కాల్స్ వచ్చినప్పుడు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఓటీపీ, అనుమానాస్పద లింకుల పట్ల జాగ్రత్త

ఇటీవల ఓటీపీ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో బ్యాంకు అధికారులమని చెప్పినా, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసినా ఎవరికీ ఓటీపీలు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించవద్దని సూచించారు. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడం, ఆన్‌లైన్‌లో వచ్చే ఆకర్షణీయమైన ఆఫర్లను నమ్మడం వంటి చర్యలకు దూరంగా ఉండాలన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును సైబర్ నేరగాళ్లు క్షణాల్లో దోచుకుంటున్నారని, ఇలాంటి మోసాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏదైనా అనుమానాస్పద ఫోన్ కాల్ లేదా మెసేజ్ వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా ఒక్క క్షణం ఆగి, ఆలోచించి, నిజానిజాలను నిర్ధారించుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలి. ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే అంత త్వరగా మోసపూరిత లావాదేవీలను నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

సైబర్ నేరాల నివారణ పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు సైబర్ భద్రతపై అవగాహన పెంచుకొని కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులకు కూడా ఈ విషయాలను తెలియజేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, టౌన్ సీఐ రఘుపతి రెడ్డి, రూరల్ సీఐ అంజలి, సైబర్ సెక్యూరిటీ అధికారులు,సిబ్బంది, విద్యార్థులు, యువత, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్ట్ రామన్న నాయక్‌పై హత్యాయత్నం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

- జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేసిన టి యు డబ్ల్యు జె143 నాయకులు.



నర్సంపేట రూరల్, అక్టోబర్ 31,

ప్రజా తీర్పు ప్రతినిధి:

మహబూబాబాద్: గూడూరు మండలం ఏపూరు గ్రామానికి చెందిన గిరిజన వర్కింగ్ జర్నలిస్ట్, జనంసాక్షి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, తెలంగాణ ఉద్యమకారుడు, టీయూడబ్ల్యూజే 143 గూడూరు మండల ప్రధాన కార్యదర్శి బానోతు రామన్న నాయక్‌పై జరిగిన హత్యాయత్నాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ మహబూబాబాద్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు శనివారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. గిరిజనుల సమస్యలు, ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్న రామన్న నాయక్‌పై కొందరు కక్షగట్టి పక్కా ప్రణాళికతో హత్యాయత్నానికి పాల్పడినట్లు ఆరోపించారు. నంబర్ ప్లేట్ లేని కారులో సంచరిస్తూ ముందుగా రెక్కీ నిర్వహించిన ఐదుగురు గుర్తుతెలియని దుండగులు, రామన్న నాయక్ బైక్‌పై వెళ్తుండగా మామిడి తోట సమీపంలో కారుతో వెంబడించి అడ్డగించి, బీరు సీసాలు, ఇనుప రాళ్లు, కత్తులతో దాడికి పాల్పడినట్లు వివరించారు. ఈ ఘటనపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దాడికి పాల్పడిన ఐదుగురు నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడి వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులను సమగ్రంగా విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిబంధనల ప్రకారం నిందితులపై రౌడీషీట్ నమోదు చేయాలని కోరారు. బాధిత జర్నలిస్ట్ బానోతు రామన్న నాయక్‌కు తగిన పోలీసు రక్షణ కల్పించి, ఆయనకు పూర్తి న్యాయం చేయాలని ఎస్పీని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: టి యు డబ్ల్యూ జె143 మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గాడిపెల్లి శేఖర్, టీటీడబ్ల్యూజే ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు చందు నాయక్, జిల్లా అధ్యక్షుడు లావుడియా మనోహర్ చౌహన్, జర్నలిస్టులు రామన్న నాయక్, సుధాకర్, రవి, భానోత్ చందు, ధరావత్ రాజా తదితరులు పాల్గొన్నారు.



ఓబీసీ కాలమ్ లేకుంటే జనగణన ను అడ్డుకోవాలి :

బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్ లింగయ్య యాదవ్

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 31

ఓబిసి కాలం లేకుంటే జనగణన నుఅడ్డుకోవాలని బీసీ విద్యార్థి జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ వీరబోయిన లింగయ్య యాదవ్ అన్నారు . స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో లింగయ్య యాదవ్ మాట్లాడుతూ వచ్చే ఏడాది ఫిబ్రవరి, జనవరి నెలలో జరిగే జనగణనలో, కుల గణన బీసీలకు ప్రత్యేక కాలంను ఉండాలన్నారు అందుకు కేంద్ర ప్రభుత్వం బీసీలను గుర్తించాలన్నారు . దేశంలో పులులకు, కుక్కలకు, నక్కలకు ,పందులకు, తదితర జంతువులకు ప్రత్యేక కాలం ఉంది ఓబీసీలకు ప్రత్యేక కాలం పెట్టి జనాభా ప్రాతిపదికన ఓబీసీలకు చట్టసభలలో బీసీ బిల్లు పెట్టి రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అదే విధంగా ఓబిసి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్లు కల్పించాలని మరియు మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళల కూడా రిజర్వేషన్ను కల్పించాలనరు, నవంబర్ 24, 25న ఢిల్లీలో పెద్ద ఎత్తున బీసీ సంఘం ఆధ్వర్యంలో ధర్నాలు ర్యాలీ నిర్వహిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పరాల సాయి . గణేష్ , వెంకటేశ్వర్లు, సుమను, అశోక్, కర్ణాకర్, స్వప్న, మహేశ్వరి, సింధు, సమత తదితరులు పాల్గొన్నారు



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన హుస్నాబాద్ విద్యార్థి

హుస్నాబాద్ అక్టోబర్ 31 రవీందర్ ప్రజా తీర్పు

సిద్దిపేట జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో 70వ ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి (సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట) పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగాయి.14 , 17 సంవత్సరాల బాలబాలికల విభాగంలో జరిగిన ఈ పోటీలలో 17 ఏళ్ల బాలుర 400 మీటర్ల పరుగు పందెంలో హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు చెందిన ఎంపీసీ విద్యార్థి జి. రిశ్వంత్ ప్రథమ స్థానం కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రిశ్వంత్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక అయినందుకు కళాశాల ప్రిన్సిపల్ చెన్నూరి గంగాధర్ మరియు లెక్చరర్ లు శ్రీనివాస్ రాజు , రజినీలు అభినందలు తెలియజేశారు. విజేతను సిద్దిపేట పట్టణ ఏసీపీ రవీందర్ రెడ్డి బంగారు పతకంతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ విద్యార్థి కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి నర్రా భాస్కర్ రెడ్డి,అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. వెంకటస్వామి, సీనియర్ పీడీలు సుజాత, రామేశ్వర్ రెడ్డి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

అమ్మ ఒడికి దూరమైన పసికందు.. పాడిచనుపల్లి తాండ సమీపంలో వదిలివేత

పాపన్నపేట/మెదక్, అక్టోబర్ 31, (ప్రజా తీర్పు ప్రతినిధి):


కన్ను తెరిచి లోకాన్ని చూడకముందే ఆ పసికందుకు కష్టాలు మొదలయ్యాయి. అమ్మ ఒడిలో వెచ్చగా ఉండాల్సిన వయసులో అనాథగా మారి, ఎవరి ఆదరణ కోసం ఎదురుచూస్తున్నాడో తెలియని పరిస్థితి. అప్పుడే పుట్టిన పసిబాబును గుర్తుతెలియని వ్యక్తులు వదిలివెళ్లిన ఘటన స్థానికంగా కలచివేసింది. పాపన్నపేట మండలం పొడిచనుపల్లి తాండ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు పసికందును వదిలివెళ్లినట్లు జిల్లా బాలల సంరక్షణ విభాగానికి సమాచారం అందింది. వెంటనే స్పందించిన శిశు సంక్షేమ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని చిన్నారిని రక్షించారు. అనంతరం చికిత్స నిమిత్తం మెదక్‌లోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ఈ ఘటనపై అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. వైద్యుల సలహా మేరకు పసిబాబుకు మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు. తల్లి ఒడిలో ఉండాల్సిన పసిప్రాణం ఇలా ఆసుపత్రి మంచంపై చికిత్స పొందుతున్న తీరు హృదయాలను కలచివేస్తోంది. ఆ బిడ్డకు ఏ పాపం తెలియదు.. ఈ లోకంలోకి అడుగుపెట్టడమే తప్ప అతడు చేసిన తప్పేమీ లేదు. నవమాసాలు మోసి జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఇలాంటి నిర్ణయం ఎందుకు తీసుకున్నారో తెలియదు. పసిపిల్లలను ఇలా వదిలేయడం అత్యంత బాధాకరం. ఆ చిన్నారి త్వరగా కోలుకుని ఆరోగ్యంగా ఉండాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.



సూర్యాపేట జిల్లాలో జనగణన-2027 రెండో విడత శిక్షణ కార్యక్రమం

- డిజిటల్ విధానంలో జనగణన--2027 నిర్వహణకు సన్నాహాలు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 31



శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో రెండో విడత జనాభా గణన-2027 శిక్షణ కార్యక్రమం లో జిల్లాలో ఛార్జ్ ఆఫీసర్స్ / అడిషనల్ ఛార్జ్ ఆఫీసర్స్ / జిల్లా అధికారులు పాల్గొన్నారు. 2వ రోజు శిక్షణ తరగతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారతదేశంలో తొలిసారిగా జనగణన--2027ను డిజిటల్ విధానంలో నిర్వహించనున్న నేపథ్యంలో, అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఖచ్చితమైన జనాభా వివరాలను సేకరించడం ఈ కార్యక్రమంలో ప్రధాన అంశంగా నిలిచింది. డిజిటల్ విధానంలో సమాచార నమోదు, ఎన్యూమరేషన్ బ్లాకుల ఏర్పాటు, సబ్ బ్లాకుల విభజన, ఎన్యూమరేటర్లు మరియు సూపర్‌వైజర్ల కేటాయింపు వంటి అంశాలపై అధికారులకు శిక్షణ అందించారు. జనాభా గణన విధానాలు, సాంకేతిక అంశాలు, బ్లాకుల విభజన, సమాచార సేకరణ పై జిల్లా జనగణన ఇన్‌చార్జి ఇస్లావత్ హోబలాల్, మాస్టర్ ట్రైనర్ వై. జంగయ్య అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు జిల్లా జనగణన అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు ఆర్డీవోలు తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవో లు పాల్గొన్నారు. జిల్లా జనాభా గణన అధికారి ఎల్. కిషన్ పాల్గొన్నారు. జనాభా గణన రెండో విడతలో ప్రతి వ్యక్తికి సంబంధించిన జనాభా వివరాలను 40 ప్రశ్నల ద్వారా సేకరిస్తారు. కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాకుల పరిధిలో ప్రతి వ్యక్తి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం, బ్లాకుల విభజనను సక్రమంగా చేపట్టడం, డిజిటల్ విధానంలో సమాచారాన్ని నమోదు చేయడం, గణన ప్రక్రియను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయడంపై శిక్షణలో ప్రత్యేకంగా దృష్టి సారించ వలసినదిగా కోరినారు. జనాభా గణనలో సాధారణ గృహాలు, సంస్థాగత గృహాలు, నిరాశ్రయుల వివరాలను సక్రమంగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని శిక్షణలో వివరించారు. ముఖ్యంగా 2027 ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి నిరాశ్రయుల జనాభాను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం గుర్తించి గణనలో చేర్చాల్సి ఉంటుందని తెలిపారు. అర్హులైన ఏ ఒక్క వ్యక్తి కూడా జనాభా గణన నుంచి మినహాయించబడకుండా అధికారులు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. జనాభా గణనకు ముందు 15 రోజుల పాటు స్వీయ గణన ప్రక్రియ నిర్వహించనున్నారు. ఈ ప్రక్రియలో ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని జనగణన విజయవంతానికి సహకరించాలని అధికారులు కోరారు. జనగణన ద్వారా సేకరించే ఖచ్చితమైన జనాభా సమాచారం భవిష్యత్తులో ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల రూపకల్పనకు కీలకంగా ఉపయోగపడుతుంది. జనగణన--2027 రెండో విడత జనగణనను తప్పులు లేకుండా, బాధ్యతయుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు కూడా చురుకుగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరినారు.



హుస్నాబాద్ నియోజకవర్గం కరువు ప్రాంతంగా ప్రకటించాలి

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

హుస్నాబాద్ అక్టోబర్ 31 రవీందర్ ప్రజా తీర్పు

హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పిలుపుమేరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివారం ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ చౌరస్తాపై రాస్తారోకో చేయడంతో వాహనాలు ఎక్కడికక్కడ స్తంభించిపోయాయి. గంట సేపుకు పైగా సాగిన ఈ ధర్నా సాగింది. బీఆర్ఎస్ నాయకులు, రైతు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్ ని నో ప్రభావం ఉన్నప్పటికీ ముందస్తు చర్యలు చేపట్టడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని... ముమ్మాటికి కాంగ్రెస్ తెచ్చిన కరువేనని అన్నారు. త్రాగునీరుకు, సాగునీరుకు కాలేశ్వరం ప్రాజెక్టు నీళ్ళు ఇచ్చేది అయినప్పటికీ, పంపింగ్ ద్వారా ప్రాజెక్టులను నింపకుండా నిర్వీర్యం చేస్తున్నదని మండిపడ్డారు. పది సంవత్సరాల క్రితం ఇచ్చిన కరెంటును ఇప్పుడు ఈ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ రబీ సీజన్ లో ఆరుతడి పంటలు వేయమని కాంగ్రెస్ చెబుతున్నప్పటికీ, మొక్కజొన్న వంటి పంటలు పండించాలంటే కరెంటు కావాలి. దీనికైనా ఎక్కడి నుంచి కరెంటు ఇస్తారని అన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు పడక పంటలు ఎండిపోతున్న పరిస్థితిని చూసి కూడా హుస్నాబాద్ నియోజకవర్గం కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడంలో కాంగ్రెస్ విఫలమైందని, ఇందులో వైఫల్యం కొట్టొచ్చినట్టుగా కనబడుతుందని విమర్శించారు. హుస్నాబాద్ కు స్వయంగా శాసనసభ్యులు, మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్న ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కృష్ణా, గోదావరి జలాలు ఆంధ్రకు పోతుంటే సీఎం రేవంత్ రెడ్డి తన గురువు చంద్రబాబుకు గురుదక్షిణ గా దాసోహం అంటూ వంత పాడాడని ఎద్దేవా చేశారు. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ తనను కాపాడతాడనే భ్రమలో ఉన్నాడని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్ట్ నుండి పంపించేసి జనాలకు అందిస్తే కరువు వచ్చేది కాదని, మూడు సంవత్సరాలు దాటిన పెన్నన్లు పెంచలేని దద్దమ్మ ప్రభుత్వమని, ఐఏఎస్ అధికారులే కాంగ్రెస్ ప్రభుత్వంలో విముఖత చూపడానికి ఆసక్తి కనబరచక సీనియర్లే పక్కకు తప్పుకుంటున్నారు అని అన్నారు. అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ ఆర్డిఓ కార్యాలయంలోని డి ఏ ఓ ఆరిఫా కు వినతి పత్రం ఇచ్చారు.

నేరెళ్ల గ్రామంలో విషాదం: ఆస్తి తగాదాలతో కన్న కొడుకు చేతిలో తండ్రి మృతి

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) అక్టోబర్ 31



జగిత్యాల జిల్లా నేరెళ్ల మండల కేంద్రమైన నేరెళ్ల గ్రామంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. ధర్మపురి ఎస్ఐ సదాకర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మేడి వెంకటేశం (55) ను అతని కుమారుడు లక్ష్మణ్ ఆస్తి తగాదాల నేపథ్యంలో కట్టెతో తలపై కొట్టినట్లు సమాచారం. తీవ్ర గాయాలైన వెంకటేశం అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల సమాచారంతో ధర్మపురి ఎస్ఐ సదాకర్ వెంటనే సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆస్తి పంపకాల విషయంలో కొంతకాలంగా తండ్రీ కొడుకుల మధ్య గొడవలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఎస్ఐ సదాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఎస్సై సుధాకర్ తెలిపారు.



బూడిద శంకర్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మైత్రి ఆటో యూనియన్ సభ్యులు

- నిరుపేద ఆటో కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తోటి డ్రైవర్లు

మంథని, అక్టోబర్ 31 ప్రజాతీర్పు)

మంథని పట్టణంలోని మూడో వార్డు అంబేద్కర్ నగర్ చెందిన బూడిద శంకర్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ, కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది. శనివారం మైత్రి ఆటో యూనియన్ సభ్యులందరూ ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యాన్ని అందించి, చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి శంకర్ అమర్ రహే అంటూ నివాళులర్పించారు. బూడిద శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించాలనే ఆలోచనతో మైత్రి ఆటో యూనియన్ తరపున 5000 రూపాయలు, గంగా అడ్డా డ్రైవర్లు 5200, లోకల్ అడ్డా డ్రైవర్లు 12 వేల రూపాయలు, మైత్రి ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు, న్యాయవాది పులి అశోక్ కుమార్ 500 రూపాయలను బాధిత కుటుంబానికి అందజేశారు. తోటి డ్రైవర్ కుటుంబ పరిస్థితిని గుర్తించి ఆర్థిక సహాయం అందించిన ఆటో డ్రైవర్లకు కుటుంబ సభ్యులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఆటో యూనియన్ అధ్యక్షులు గడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తుంగల రాజు, కోశాధికారి పెంటరి రాజు, గంగా అడ్డా కార్యవర్గ సభ్యులు బడికేల శ్యామ్, లోకల్ అడ్డా కార్యవర్గ సభ్యులు, నక్క శ్రీనివాస్, ఆటో యూనియన్ సోషల్ మీడియా ఇంచార్జ్ మాదేశి శ్రావణ్ కుమార్, సీనియర్ ఆటో డ్రైవర్లు తుంగల శ్రీనివాస్, జంజర్ల శ్రీనివాస్, ఏగోలపు సమ్మయ్య, దూడపాక మల్లేష్, శ్యామల రమేష్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020